1

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## నల్లగొండ

బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

# పెద్దాయన మార్క్..!

- కేబినెట్ బెర్త్ లో జోక్యం
- చర్చనీయాంశంగా మారిన జానారెడ్డి లేఖ
- జిల్లా నేతలకు పదవులు దక్కేనా ?



**రేవంత్ రెడ్డి సర్కార్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పెద్దాయన పాత్ర పోషిస్తున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో పెద్దాయనగా పేరొందిన ఆయన ఇప్పుడు ఆ పాత్ర పోషిస్తూ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ప్రచారం జరుగుంతుండడంతో ఇందులోనూ తన మార్క్ చూపించనున్నట్టు కాంగ్రెస్ నేతలు గుసగుసలాడుకుంటున్నారు. అందులో భాగంగా తాజాగా మంగళవారం జానారెడ్డి పార్టీ అధిష్టానం అయిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది.**

నవతెలంగాణ-మిర్యాలగూడ

రేవంత్ రెడ్డి సర్కార్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పెద్దాయన పాత్ర పోషిస్తున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో పెద్దాయనగా పేరొందిన ఆయన ఇప్పుడు ఆ పాత్ర పోషిస్తూ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. జానారెడ్డి సహకారంతోనే రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి వచ్చిందని రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారినా ఇప్పుడు ప్రభుత్వంలోని కీలకపాత్ర పోషించడంతో పార్టీలో ప్రభుత్వంలో ఆయన మార్క్ కనిపిస్తుంది. 2023లో ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పి అప్పుడు జరిగిన సాధారణ ఎన్నికల్లో పోటీ చేయకుండా తన చిన్న కుమారుడిని సాగర్ నియోజకవర్గం నుండి పోటీ చేయించి గెలిపించుకున్నారు. 2024లో పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద కుమారుడు రఘువీర్ రెడ్డిని నల్గొండ ఎంపీగా గెలిపించుకున్నారు. ఇద్దరు కుమారులను రాజకీయవారుసులుగా ఎంపీ, ఎమ్మెల్యే లుగా గెలుపించుకున్నారు. ఇప్పుడు వాటిల్లో ప్రభుత్వంలో ఎలాంటి పదవి లేకపోయినా తానే కీలకంగా వ్యవహరిస్తూ పాలన సాగిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల ఎమ్మెల్యేల కోటలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు పదవులలో రెండు పదవులు మిర్యాలగూడ నియోజవర్గానికి చెందిన తన అనన్య శిష్యుడైన కేతావత్ శంకర్ నాయక్ కు, సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగాపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకంగా ఉన్న అద్దంకి దయాకర్ లకు ఎమ్మెల్సీ పదవులు ఇప్పించుకున్నారు. చివరి నిమిషంలో విజయశాంతి పేరు తెరపైకి రావడం అధిష్టానం ఆమెకి హామీ ఇవ్వడంతో ఆమెకి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారని, లేనిపక్షంలో ఆ పని కూడా జానారెడ్డి సూచించిన వ్యక్తికే వచ్చేదని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఇటీవల భర్తీ అయిన కార్పొరేషన్ పదవిలో కూడా జానారెడ్డి సూచించిన వారికే మెజార్టీ పదవులు అందాయని పార్టీలో హార్ట్ కామెంట్‌గా సాగుతుంది. కొన్ని రోజులుగా ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ప్రచారం జరుగుతూ ఉండడంతో ఇందులోనూ తన మార్క్ చూపించనున్నట్టు కాంగ్రెస్ నేతలు గుసగుసలాడుకుంటున్నారు. అందులో భాగంగా తాజాగా మంగళవారం జానారెడ్డి పార్టీ అధిష్టానం అయిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్‌కు లేఖ రాయడం చర్చనీయంగా మారింది.

**జిల్లా నేతలకు పదవులు దక్కేనా..?**

జానారెడ్డి అధిష్టానానికి లేఖ రాయడం పై జిల్లా నేతల్లో ఆందోళన నెలకొంది. నేడు రేపో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో తమకు అవకాశం దొరుకుతుందని ఆశతో ఉన్న నేతలకు జానారెడ్డి లేఖ కలవరపెడుతుంది. అధిష్టానానికి రాసిన లేఖలు మంత్రివర్గ విస్తరణలో రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాలో ప్రజా ప్రతినిధులకు ప్రధానంగా ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొనడంతో మంత్రపతులపై ఆశలు పెట్టుకున్న జిల్లా నేతల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే మంత్రి పదవి దాదాపు ఖాయమైందని భావిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశలపై అనుమానాలు కలుగుతున్నాయి. తమ్ముడైన రాజగోపాల్ రెడ్డి కి ఎలాగైనా ఈ సారి మంత్రి పదవి ఇప్పించు కోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జానారెడ్డి లేక చర్చనీయంగా మారింది. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలలో జానారెడ్డి లేఖ పైనే చర్చ జరుగుతుంది. రంగారెడ్డి హైదరాబాద్ జిల్లాల నేతలకు ఆశలు చిగురించగా ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలకు కలవరపెడుతుంది. దీంతో ఒక రెండు రోజుల్లో భర్తీ కానున్న క్యాబినెట్లో ఎవరికి అవకాశం దొరుకుతుందోననే టెన్షన్ నెలకొంది.



### సన్న బియ్యం పథకం ...

# నిరుపేదల ఆత్మగౌరవ పథకం

**4 కోట్లా63 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారంనల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అంతేకాక గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఎస్ఎల్బిసికి 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామన్నారు. టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలు పెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు.

**రైతులు సన్నధాన్యాన్ని పండించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి**

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుదారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల,హాస్టల్ విద్యార్థులు, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు. సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు. సన్న బియ్యం ఉపయోగపడతాయని చెప్పారు.

**నాలుగు కోట్ల 63 లక్షల అభివృద్ధి పనుల శంకుస్థాపన**


అంతకుముందు మంత్రి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక 28 లక్షల రూపాయలతో నిర్మించనున్న మూడు సిసి రోడ్లపనులకు, 3 కోట్ల45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 7 నూతన గ్రామీణ రహదారుల పనులకు, 70 లక్షల రూపాయలతో చేపట్టే ఒక రోడ్డు నిర్వహణ పనులకు, మరో 20 లక్షలతో డిఎంఎఫ్టీ కింద చేపట్టనున్న ఒక పనికి శంకుస్థాపన చేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి తదితరులు మాట్లాడారు .ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవోవై. అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డిఎస్ఓ హరీష్ డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యానాయక్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, పాల్గొన్నారు .

# ప్రజా పోరాటాల పై నిర్బంధాలు ఆపాలి

- ప్రజా పాలనలో పోలీసు రాజ్యం నడుస్తున్నది
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ - క్లాక్ టవర్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా కార్మిక పోరాటాలపై పోలీసు నిర్బంధాలను ఆపాలని సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు . ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా పాలనలో తమ సమస్యలను పరిష్కరించమని అధికారులకు, మంత్రులకు వినతి పత్రాలు సమర్పించినా ఎక్కడ కూడా పరిష్కరించడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం కానందున ప్రజా ఉద్యమాల ద్వారా నిరసనలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజా నిరసన స్వేచ్ఛగా తెలుపవచ్చు అంటూనే పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులు ప్రజలు ప్రశ్నిస్తున్న వారి ఇండ్లకు వెళ్లి రాత్రిపూట పోలీసు స్టేషన్లో అరెస్టులు చేసి నిర్బంధాన్ని కొనసాగిస్తురని తెలిపారు. ఈ నెలలో అరెస్టులు చేసి నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అంగన్వాడి, ఆశా వర్కర్స్ ,మున్సిపల్, గ్రామపంచాయతీ వర్కర్స్ ,మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీ, భవన నిర్మాణం ,ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల ఇండ్లలోకి పోలీసులు జొరబడి కార్మికులను, నాయకులు అరెస్టులు చేయడానికి తప్పుపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెప్పుకునే హక్కులను, స్వేచ్ఛను ఇచ్చామని నాయకుల ఇండ్లకు వెళ్లి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేయడం తమ ప్రభుత్వానికి విధానం కాదని సీఎం అసెంబ్లీలో ప్రకటించారని పేర్కొన్నారు. ఒక రోజు గడవకు ముందే సీఎం ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలో అమలు జరగడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని, అసంతృప్తిలో ప్రజలు, కార్మికులు, రైతులు ఉన్నారని తెలిపారు. రాష్ట్రమంతా జిల్లాల్లో పోలీసు యాక్ట్ 30ని అమలు చేస్తున్నారని, 144 సెక్షన్ విధించి పోరాటాలపై ఆందోళనలపై నిర్బంధ ఆంక్షలు విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు నీటి మూటలుగానే మిగిలిపోవటం వల్ల ఉద్యమాలు పుట్టుకొస్తున్నాయని తెలిపారు. చట్టబద్ధత హక్కులను విస్మరించి ప్రజాతంత్ర హక్కులను పరిరక్షించాలని ప్రజా పోరాటం వల్ల పోలీసు వ్యవస్థల తీరు మార్చుకోవాలని కోరారు.



## ఎమ్మెల్సీ సత్యంకు ఘనంగా సన్మానం

నవ తెలంగాణ- మునుగోడు

ఎమ్మెల్యే కోటాలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం ను మంగళ వారం మండలంలోని చోల్లేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు జలిగల ముత్యాలు ఎమ్మెల్సీ నివాసం కు వెళ్లి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించిన ఉద్యమకారుడు ఎమ్మెల్సీగా అవకాశం రావడం గర్వకారణం అని అన్నారు .



## మరెడ్డి వెంకట నరసమ్మ మృతికి సంతాపం

నవ తెలంగాణ- నకిరేకల్

శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన మరెడ్డి వెంకటనర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## 3వ వార్డులో ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణా -క్లాక్ టవర్

నల్గొండ పట్టణం 3 వార్డు లెప్రసీ కాలనీలో మంగళవారం ఐద్వా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ రేషన్‌కార్డులు ఇవ్వాలని, అర్హులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఎన్నుకున్నారు. వార్డు అధ్యక్ష కార్యదర్శులుగా గుండు సంధ్య, అన్న లను , కమిటీ సభ్యులుగా నాగమ్మ, బిపాషా, పద్మ ఎన్నుకున్నారు.





## సాగర్‌లో దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళా నిలయం ప్రారంభం

నవతెలంగాణ- నాగార్జునసాగర్

జాతీయ అవార్డు గ్రహీత,చిత్రకారుడు, కళాకారుడు దాసి సుదర్శన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయాన్ని హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎంవి .రమణారెడ్డి ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని దాసి సుదర్శన్ నివాసాన్ని చిత్రకళా నిలయంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దాసి సుదర్శన్ సంస్మరణ సమావేశంలో ముఖ్యఅతిథిగా హైదరాబాద్ ఆర్ట్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎం వి.రమణారెడ్డి మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం ఉన్నవారు సమాజానికి స్ఫూర్తినిచ్చే దీపం లాంటి వారిని, వారిలో దాసి సుదర్శన్ ఒకరని కొనియాడారు. దాసి సుదర్శన్ ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్నాడని అన్నారు. దాసీ సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో ప్రతి ఏటా ఒకరోజు సాహిత్యపరమైన కార్యక్రమాన్ని హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. దాసీ సుదర్శన్ నిలయాన్ని కల్చరల్ సెంటర్ గా ఏర్పాటు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు. నిర్వహించాలన్నారు. దీనికోసం విశ్రాంత జిల్లా అధికారి రామ్మోహన రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ దాసి సుదర్శన్ స్మారక చిత్రకళ నిలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం పలువురు దాసి సుదర్శన్‌తో తమకు ఉన్న అనుభవాన్ని వ్యక్తపరిచారు. సాహిత్య అకాడమీ సభ్యులు ప్రముఖ సాహిత్య వేత్త ప్రసేన మాట్లాడుతూ దాసి సుదర్శన్ వేసిన చిత్రాలలో తెలంగాణ గడిలో అణిచివేతను తెలియచేసేలా,బాంచన్ దొర బతుకుల పై ప్రతిబింబిస్తాయని విశ్లేషించారు. దాసి సుదర్శన్ ఆశయాలను, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ సతీమణి స్వతంత్ర, కుమారుడు చక్రవర్తి, ప్రముఖ కారికేచరిస్ట్ శంకర్, కూరెళ్ల శ్రీనివాస్, ప్రముఖ చిత్రకారులు నరసింహ, విజయ్, ఆనంద్, మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు,సాహితీవేత్తలు రఘు,సరికొండ నరసింహరాజు, రామ్మోహన రాజు,పున్న కృష్ణమూర్తి, వేణు సంకోజు, శిల్ప కళాకారుడు శ్యాంసుందర్రావు, హరి,మున్నా, సమతా ప్రసాద్,కిరణమై, కే శ్రీనివాస్, కర్తయ్య కె. వి లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

## నేడు సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నార్కట్ పల్లి

ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నార్కట్ పల్లిలో పట్టణంలోని వేణుగోపాలస్వామి గుడి ఎదురుగా మాండ్రా రోడ్డు లో గల షాప్ నెంబర్ -29 నందు నేడు 02 -04-25 (బుధవారం) ప్రారంభించనున్నారు.

# సీపీఐ(ఎం) నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనేబేషరతుగా విడుదల చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, చిన్నపక లక్ష్మీనారాయణలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళనకు మద్దతుగా నిలవడం, ప్రజా సమస్యలపై పోరాడటం రాష్ట్ర ప్రభుత్వం సహించలేక, అక్రమ అరెస్టులు జరిపిస్తున్నారని విమర్శించారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, ఈ అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను అణచలేవని స్పష్టం చేశారు.యూనివర్సిటీ 400ఎకరాలు భూముని అమ్మడం సిగ్గుచేటన్నారు. అరెస్టయినవారిలో జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య,మండల పట్టణ నాయకులు కొండా వెంకన్న ,బొల్లు రవీందర్, పూట్యూరి మధుసూదన్ రెడ్డి ,సైదాచారి, కన్నీకంటి నత్యనారాయణచారి, కండె యాదగిరి, బండ మహేష్ ఉన్నారు.

తిప్పర్తి మండలంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్, సీపీఐ(ఎం) నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు .



**ఎంజీయూలో..**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఎంజీయూ బీఆర్ఎస్వి, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సంధర్బంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ వెంటనే భూముల విక్రయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ నాయకులు జనంపల్లి జాన్‌ప్రేం, పాక రవి,మాచర్ల సుధీర్ , వాడపల్లి నవీన్ ,ఎస్ఎఫ్ఐ ఎంజీయూ అధ్యక్షులు రవి, ఎంఎస్ఎఫ్ ఎంజీయూ అధ్యక్షులు తరుణ్, కోటి ముఖేష్ తదితర విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు





**మునుగోడు:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టిన ప్రయత్నాలను విరమించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ అన్నారు. మంగళవారం యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా సీపీఐ(ఎం) నాయకులను మునుగోడు పోలీస్ లు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , యాస రాణి శ్రీను , వంటేపాక రమేష్ తదితరులు ఉన్నారు.



**పెద్దవూర :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని ఇది సిగ్గు చేటనిసీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుబ్బ రామ చంద్రయ్య అన్నారు.మంగళవారం పెద్దవూర మండల కేంద్రం లో వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మద్దతు తెలుపుతూ ధర్నాకు వెళ్లకుండా తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేయడం సమాజానికి తలవంపులని అన్నారు.అరెస్టు అయిన వారిలోదోరేపల్లి మల్లయ్య, ఎస్.కె బషీర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కృష్ణ ఉన్నారు.







**మిర్యాలగూడ :** హెచ్ సి యూ భూములు విక్రయాన్ని ఆపేంతవరకు పోరాడుతామని, అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేదావులు ఖండాంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ కోరారు. తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడం పట్ల నిరసిస్తూ ఆయన మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400ఎకరాల భూమి ని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత వారం రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోరాడుతున్న విద్యార్థి లోకం పై పోలీసులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గం అన్నారు. అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు ,ఆనంద్,రవి, రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ టౌన్ ,కార్యదర్శి న్యూమన్ బిస్మిల్లా ఉన్నారు.

**నాంపల్లి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టిన ప్రయత్నాలను విరమించుకొని విద్యార్థి ఉద్యమకారులపై పోలీస్ నిర్బంధాన్ని ఆపాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సభ్యుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం మండల కేంద్రంలో తెల్లవారు జామున ఆ పార్టీ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు.





**వేములపల్లి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని ఆపేంతవరకు పోరాడుతామనిసీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సీపీఐ(ఎం) ,ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసుల అక్రమ అరెస్టులను జిల్లా వ్యాప్తంగా విద్యావంతులు, మేదావులు ఖండాంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్, పుట్టల సైదులు తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో ఎలాంటి పోరాటాలు నిర్వహించకుండా మంగళవారం ముందస్తుగా సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బందించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ ను గృహనిర్బంధం చేశారు..అరెస్టు అయిన వారిలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శివంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, వంటే పాక కృష్ణ, ఏర్పుల తజేశ్వర్, వంటే పాక జమదగ్ని ఉన్నారు.



**మర్రిగూడ:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(%ఎజఖ%) 400 ఎకరాల భూములను కాపాడుకోవడానికి హైదరాబాదులోని ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ముందు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మంగళవారం మండల కేంద్రానికి చెందిన ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.అరెస్టు అయిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కొండ్రెడ్డి గిరి ఉన్నారు.



## కాల్వలో ఆటో బోల్తా పలువురి గాయాలు

నవతెలంగాణ-మునగాల

ఆటో బోల్తాపడి పలువురికి గాయాలైన ఘటన మండల పరిధిలోని బారకత్ గూడెం సమీపంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బొంతు వీరన్న తన తమ్ముడి భార్య భవాని, ముగ్గురు పిల్లల్ని తన ఆటోలో ఎక్కించుకొని కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి వెళుతున్నాడు. మార్గమధ్యలో బరాకత్ గూడెం గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న మరో ఆటో తమ ఆటోపైకి దూసుకొచ్చినట్లు బాధితులు తెలిపారు. ఆటోను తప్పించే క్రమంలో అదుపు తప్పి కాల్వలో పడిపోయింది. ఈ ఘటనలో డ్రైవర్ వీరన్నకు అతని తమ్ముడు భార్యకు, ముగ్గురు పిల్లలకు స్వల్ప గాయాలు కాగా కృష్ణా నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి జమునకు తీవ్ర గాయాలైయ్యాయి. కాల్వలో ఆటో పడినా తాము ప్రాణాలతో బయట పడ్డామని బాధితులు కన్నీరు పెట్టారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఏఎస్ఐ కల్లు శ్రీనివాస రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తర లించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
# సూర్యాపేట
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ -సూర్యాపేట టౌన్



మద్దిరాల మండలంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఏఎస్సై మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాద్ జిల్లా పెద్దముప్పారం గ్రామానికి చెందిన అలువాల స్వరాజ్యం(58) కుంటపల్లి గ్రామానికి మిరపకాయ వేరుటకు కులికి వచ్చి తన తోటి కూలీలు ఆటోలో వస్తుండగా వారికోసం ఎదురుచూసి కూలీల ఆటో రాగానే ఉదయం కుంటపల్లి గ్రామ పంచాయతీ ముందు ఆగిఉన్న ఆటో దగ్గరకు వెళ్ళి ఆటోపక్కన నిలబడి తోటి కూలీలతో మాట్లాడుతుండగా మద్దిరాల వైపు నుండి ఒక గుర్తు తెలియని కారు వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టగా ఆమెకు తలకు, కాళ్లకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు, చిన్న కూతురు ధర్మరపు రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు తెలిపారు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి

- హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి
- నేడు మండల, పట్టణ కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు



నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద, సీపీఐ(ఎం) కార్యకర్తలపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తూ హెచ్‌సీయూ భూముల వేలంపాటంను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయు భూముల రక్షణ కోసం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సియు గేటు ముందు నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించు కోవాలని డిమాండ్ చేశారు. భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఐఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె. నరసింహారావు, దండ వెంకటరెడ్డి, పులుసు సత్యం, మేకన బోయిన శేఖర్, వీరబోయిన రవి, సాయికుమార్, మేరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు: ములకలపల్లి రాములు**

హెచ్‌సీయూ 400 ఎకరాల భూములను అమ్మి వేయడానికి నిరసిస్తూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులుపై కేసులు ఎత్తివేయాలని నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ,పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి భూములు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడతాయని విద్యాభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.గత మూడు .నాలుగు రోజుల నుండి విద్యార్థుల పైన నిరసనకారుల పైన అక్రమ అరెస్టులు చేయటం సరియైనది కాదని తెలిపారు. అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు విద్యార్థుల పైన ఆందోళన కారుల పైన నిర్బంధాన్ని ఆపాలని కోరారు. నేడు జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

**సూర్యాపేటటౌన్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని అమలుచేస్తోందని, సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపైకి పోలీసులను పంపి పండుగ పూట భయభ్రాంతులకు గురి చేస్తూ అరెస్ట్ చేయడం దుర్మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు,



తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అన్నారు. సీపీఐ(ఎం) యువజన సంఘం నాయకులను పోలీసులు హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి చివ్వెంల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విద్యార్థులకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అరెస్టు చేసిన వారిలో సునిల్, అమ్మయ్య, బుర్రి నవీన్ తదితరులున్నారు.

**పెన్‌పహాడ్:** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని, లాఠీ చార్జీనీ ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు కోరారు. విద్యార్థి నాయకులు ఎర్రం నవీన్‌తో పాటు, మరో విద్యార్థి నాయకుడ్ని అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ చేయడం అన్యాయమన్నారు. వీరిని తక్షణమే విడుదల చేయాలన్నారు. 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మంగళవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా హైద్రాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ముందు ధర్నాలో భాగంగా సీపీఐ(ఎం), ప్రజా సంఘాల నాయకులను ఎక్కడ అక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని నెమ్మాది ఖండించారు.

మండలంలోని వివిధ గ్రామ సీపీఐ(ఎం) నాయకులను హెచ్‌సియు భూముల వ్యవహారంలో విద్యార్థులపై లాఠీ చార్జి చేయడాని, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ, నాయకులను హెచ్ సి యు కు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తగా పెన్పాడ్ పోలీస్ స్టేషన్‌కి సీపీఐ(ఎం) నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాని, ఖండిస్తున్నారు. అరెస్ట్ అయిన వారిలో మండల సిపిఎం కార్యదర్శి, గుంజ, వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, భక్తాలపురం సిపిఎం కార్యదర్శి నెమ్మది పేరయ్య, ఇరుగు రమేష్ తదితరులు ఉన్నారు

**ఆత్మకూరు ఎస్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సి ముందు ధర్నాకు



బయలుదేరిన సీపీఐ(ఎం) ఆత్మకూరు ఎస్ మండల నాయకులను మంగళవారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట రెడ్డి, మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, ఎరుకల నాగరాజు తదితరులు ఉన్నారు.

**సూర్యాపేట టౌన్:** అక్రమ అరెస్టులతో, అణచివేతలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, సీపీఐ(ఎం) పాలకీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు సీపీఐ(ఎం) తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా సీపీఐ(ఎం) నాయకులను ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పగడాల మట్టేష్, మట్టయ్య,పొదిలి సైదులు, ఒంటెపాక చంద్రయ్యలను అరెస్టు చేశారు.

**చిలుకూరు:** ముందస్తు అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరని సీపీఐ(ఎం) వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, బేతవోల్ కార్యదర్శి పిల్లి వీరమల్లు, లింగయ్య తురక నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**తుంగతుర్తి:** హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విఎన్ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమన్నారు. బుధవారం సీపీఐ(ఎం) పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాల్లో నిరసన ఉంటుంది కావున తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు మేధావులు ఇతర నాయకులు హాజరై ప్రభుత్వ భూమిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**కోదాడ టౌన్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములను అమ్మి వేయడానికి నిరసిస్తూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పై కేసులు ఎత్తివేయాలని ఏప్రిల్ రెండో తేదీన బుధవారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరు అని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు విద్యార్థుల పైన ఆందోళన కారుల పైన.నిర్బంధాన్ని ఆపాలని రేపు జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని సీపీఐ(ఎం) ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా సీపీఐ(ఎం) కోదాడ పట్టణ కార్యదర్శి . మిట్టగణు పుల ముత్యాలు ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్షులు దాసరి సాయికుమార్ షేక్ జహీర్ షేక్ రబ్బాని ముందస్తుగా కోదాడలో పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. యూనివర్సిటీ భూములు కాపాడడం కోసం సీపీఐ(ఎం) ప్రజా సంఘాలు అనునిత్యం పోరాటాలు చేస్తామని వారన్నారు.

**చింతలపాలెం:** మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాలు ప్రభుత్వ భూములను కాపాడాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజాసంఘాల నాయకులపై లాఠీచార్జికు వ్యతిరేకంగా రోడ్డుపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల కార్యదర్శి కందుల సుందరమలేశ్వర్ రెడ్డి, గ్రామశాఖ కార్యదర్శిలు జంగాల పుల్లయ్య, షేక్ జానిమియా, జనిగ వెంకన్న, షేక్ మస్తాన్, వై మోహన్ రెడ్డి, ఆదయ్య, బిక్షం, నరేందర్, షేక్ సైదా, జంగల్మియా, సాయి, సైదిరెడ్డి, తదిరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట టౌన్:** అర్వపల్లి మండల నాయకులు పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే బేశరథిగా విడుదల చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో పార్టీ మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, సంపత్ వెంకన్న కొమ్ము విజయ్ వజ్జె వినయ్ యాదవ్, జమడగుంట కృష్ణయ్య, పనస భద్రయ్య, రామవతు రాములు, వెంకన్న, జడ వెంకన్న ఉన్నారు.

హుజూర్ నగర్‌టౌన్‌లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రభుత్వ భూముల వేలాన్ని వెంటనే ఆపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ ఆందోళన చేపట్టనున్న సిఐటియు, ప్రజాసంఘాల నాయకులను మంగళవారం స్థానిక పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని చేసే ఆలోచన మంచిది కాదని ఖండించారు. ప్రభుత్వం ప్రజాపాలనపై దృష్టి సారించి ఎన్నికల హామీల అమలు చేయాలని కోరారు. ఆయన వెంట పిట్టల నాగేశ్వరావు, తురక వెంకన్న, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాలలో.. హైదరాబాదు నగరంలోని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమి నీ ప్రభుత్వం కాజేయాలని చూడడం మూర?పు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి పోలోజు అన్నారు.ప్రభుత్వ వైఖరికి నిరసనగా పిలుపు మేరకు చలో హైదారాబాద్ సేవ్ హెచ్ సీ యు కార్యక్రమంలో మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.పోలీసులు ముందస్తు అరెస్టు ను ఖండిస్తున్నట్లు వారు అన్నారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్,దీకొండ రంగయ్య, పాతూరి మల్లారెడ్డి, కన్నె వీరయ్య లను ముందస్తు గా అరెస్టు అంటూ అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

హెచ్‌సీయూ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద, సీపీఐ(ఎం) నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీయు భూముల రక్షణ కోసం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సియు గేటు ముందు మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా పార్టీ నాయకత్వాన్ని జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్నివర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. పార్టీ పిలుపులు లేకున్నా అరెస్టులు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. తక్షణమే అరెస్టు చేసిన విద్యార్థులను, జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 2న పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.


## పోరుగర్జనకు తరలిన బీసీ శ్రేణులు

నవతెలంగాణ-తిరుమలగిరి

నేడు ఢిల్లీలో జరిగుతున్న బీసీల పోరుగర్జన సభకు మంగళవారం తిరుమలగిరి పట్టణం నుండి బీసీ నాయకులు బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను అసెంబ్లీలో మార్చి 17న ఆమోదించబడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినటువంటి బిల్లును పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరుతూ బీసీల పోరుగర్జన సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, వివిధ కుల సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో జంతర్ మంతర్ దగ్గర పోరుగర్జన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల మీద అభిమానం ఉంటే, రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టం తేవాలని కోరారు. ఢిల్లీకి ప్రయాణిస్తున్న వారిలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, వంగరి బ్రహ్మం, కాసాని శ్యామ్ యాదవ్, ముద్దంగుల యాదగిరి, సంకరి కిరణ్, గుండగాని వేణు గౌడ్, రమేష్, ప్రకాష్, , తదితరులు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవ తెలంగాణ-తిరుమలగిరి



మండలంలోని వెలిశాల గ్రామంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు 24 సంవత్సరాల తర్వాత ఆత్మీయ కలయికతో ఒకరికి ఒకరు యోగక్షేమాలతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని పాఠశాల ప్రాంగణంలో నాటి పూర్వపు గురువులను పిలుచుకొని ఘనంగా సన్మానించి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి తోటి చదువుకున్న పూర్వపు విద్యార్థి బీసు యాకన్న అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబానికి స్నేహితులు బీసు అనిత కుటుంబానికి యాకన్న తోటి చదువుకున్న పూర్వపు విద్యార్థులు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిశాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుకునూరి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు రామలింగయ్య, శ్రీను, రవీందర్, శ్రీనివాస్, పార్థసారథి, అనంత రెడ్డి, ఈశ్వరయ్య, పాపయ్య, సత్యనారాయణ రెడ్డి, బండి యాదగిరి, ఆకుల రమేష్, పూర్వపు విద్యార్థులు. దుపాటి వెంకన్న, మద్దెల యాదగిరి, ఏపూరి రమేష్, శంకరాచారి,మహేంద్ర చారి, మురళి కృష్ణ, సోమన్న,పాలకుర్తి సవిత, జిలకర మల్లేశ్వరి, ఆకుల మంజుల,చేను స్వరూప,బ్రహ్మదేవర త్రివేణి,దుపటి ఇందిర, మద్దెల ఏకలక్ష్మి పాల్గొన్నారు.

## 'ముంద్ర వెంకటేశ్వరావు సేవలు చిరస్మరణీయం'

నవతెలంగాణ-కోదాడ టౌన్

ది కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధిలో ముంద్రా వెంకటేశ్వరరావు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు లారీ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు కావడంతో మంగళవారం కోదాడ పట్టణంలోని నయా నగర్‌లో గల వారి నివాసానికి లారీ అసోసియేషన్ నాయకులు వెళ్లి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తూనం కృష్ణ, అసోసియేషన్ సెక్రటరీ యలమందల నరసయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, మాజీ అధ్యక్షులు కనగల నాగేశ్వరావు, గౌరవ సలహాదారులు రామారావు, మాజీ కార్యదర్శి విలాస కవి నరసరాజు, అంజయ్య, ఆల్తా హుస్సేన్, చంద్రమౌళి, శ్రీను పాల్గొన్నారు.

# పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే మందుల సామేల్
- జిల్లాలో సన్నబియ్యం పంపిణీ షురూ

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 15 వద్ద సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించి మాట్లాడారు. ఈ సంవత్సరం ఉగాది పండుగ చరిత్ర పుటల్లో లిఖించదగ్గ రోజుగా నిల్వనున్నదన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర జనాభాలో సుమారు 80 శాతం మంది ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం లబ్ధి చేకూరుతుందన్నారు. అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ తుంగతుర్తి తహసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషుకుమార్ మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట రూరల్:** సన్న బియ్యం పంపిణీ పేదప్రజలకు వరమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట మండల పరిధిలోని తాళ్ల కాంపాండ్ గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి నాయకత్వంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఎజిపి షఫి వుల్లా, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ధరావత్ వెంకన్న నాయక్, తండు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్, గ్రామ నాయకులు ముదిరెడ్డి చైతన్య రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాముల సైదులు, ఎన్ వెంకటరెడ్డి, పాముల మల్లేష్, నోముల నాగరాజు, ఎలుక సంతోష్, పల్స జానయ్య చల్లా లింగారెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, బూర జానయ్య శంకర్, వల్లమల్ల రాంబాబు , డీలర్ గోర్ల గన్నారెడ్డి పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** మండల కేంద్రంలోని వివిధ గ్రామపంచాయతీలలో సన్నబియ్యం పంపిణీ నిర్వహించారు. చెట్ల ముకుందాపురంలో మాజీ సర్పంచ్ వరకాల లక్ష్మయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు వాస వెంకటయ్య, గ్రామపంచాయతీ పాలకమండలి మాజీ, సీనియర్, సభ్యులు, కట్టెల విజయ్ కుమార్, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూలూరి నాగరాణి, ఉప్పల వెంకటమ్మ సింగం వెంకన్న, రాయరాల మరియమ్మ, అన్నదేవర పద్మ, ఎమ్మార్వో ఆఫీస్, జూ, అసిస్టెంట్, సైదులు, డీలర్ షాపు, వరకాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే.. మండల పరిధిలోని ధూపహాడ్ న్యూ బంజర హిల్స్ వివిధ గ్రామాలలో.. సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూముల భుజంగరావు సన్నబియ్య పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తి కేశవులు, మాజీ జెడ్పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు, దొంగరి సైదులు, రెవిన్యూ ఆఫీస్ అధికారి ఏసు, చింతమల్ల నవీన్, డీలర్ నిమ్మల రాజు పాల్గొన్నారు.

**మఠంపల్లి:** మండలంలోని పలు గ్రామాల్లో సన్న బియ్యం పథకాన్ని తహసీల్దార్ మంగారాతోడ్ మంగళవారం ప్రారంభించారు. వారి వెంట ప్రజాప్రతినిధులు ముఖ్య మంజీనాయక్ తన్నీరు మల్లికార్జునరావు వంటిపు శ్రీనివాస్ ధరావత్ నవీన్ నాయక్, కుక్కల వెంకన్న, కుక్కల నాగరాజు, దుర్గయ్య ఉన్నారు.

**చిలుకూరు:** మండల వ్యాప్తంగా 17 గ్రామాల్లోని రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగినదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కిత.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్రాతి హనుమంతరావు మాజీ ఎంపీపీలు బజ్జూరి వెంకటరెడ్డి బొలిశెట్టి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

**ఆత్మకూరు ఎస్ :** సన్న బియ్యం పంపిణీని మంగళవారం మండల తహసీల్దార్ హరి కిశోర్ శర్మ పరిశీలించారు. మండలం లోని ఏనుబాముల, నెమ్మికల్, కోటినాయక్ తండాలలో నీ రేషన్ సన్న బియ్యం షాపుల్లో పంపిణీ నీ



తనిఖీ చేశారు. వారివెంట అర్ఐ ప్రదీప్ రెడ్డి, సిబ్బంది యాకుబ్ మీరా రేషన్ డీలర్లు తదితరులు ఉన్నారు. ఆయా గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు బాప్పంగు భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ గోపగాని పెద్ద వెంకన్న, భాస్పంగు లింగయ్య, వెంకన్న రవీందర్ నాయిని రామూర్తి, గూగులోతు పాండు,అయోధ్యరాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**నూతనకల్:** మంగళవారం మండల కేంద్రంలో జహంగీర్ రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, మండల నాయకులు చూరకంటిచ చంద్రా రెడ్డి, ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి, దరిపల్లి వీరన్న తోణుకునూరి సైదులు గౌడ్, బంటు బద్రి, భూరెడ్డి సంజీవరెడ్డి , గుణగంటి వెంకన్న, గోరుగంటి రామచంద్రావు, అనంతుల శ్రీను , గుగులోతు కృష్ణ నాయక్ ఫసివుల్లా ఉప్పుల పాపయ్య లింగాల రామచంద్రం, మేడిపల్లి అశోక్, జట్టంగి గణేష్ పాల్గొన్నారు.

**సూర్యాపేట టౌన్:** పేదల కడుపులు నిండడం కోసమే తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మద్దిరాల మండల కేంద్రంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, ఎపీఓ గుండు వెంకన్నమద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు, మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త క్రిష్ణమూర్తి , తాళ్లపల్లి సురేష్ గౌడ్, వల్లపు రమేష్, ఎల్లు అశోక్ రెడ్డి,చామకూరి శ్రీనివాస్, మద్దిరాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ పాల్గొన్నారు.

అర్వపల్లిలో మంగళవారం మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి ఏ సి హెచ్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, గుడిపల్లి మధుకర్ రెడ్డి డైరెక్టర్లు భైరబోయిన సైదులు తాటిపాముల జలంధర్ వేల్పుల రమేష్ భైరబోయిన మహారాజు డిప్యూటీ తహసిల్దార్ చిప్పలపల్లి యాదగిరి ఎంపీవో గోపి ఆర్ఐ జలంధర్ వెంకటరెడ్డి రేషన్ డీలర్లు మామిడి శ్రీనివాసు భద్రారెడ్డి పాల్గొన్నారు.

**మునగాల:** మునగాల, తాడువాయి. వెంకట్రాపురం గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని తాహసీల్దారు వలి గొండ ఆంజనేయులు, ఎంపిడిఓ కె.రమేష్ దీన్ దయాళ్లు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సింగిల్ విండో చైర్మ న్ వల్లపు రె డ్డి రాంరెడ్డి,కొక్కిరేణి లో లిప్ప చై ర్మెన్ మేదరమెట్ల వెంకటేశ్వరరా వు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు కొప్పుల జైపాల్ రెడ్డి,నల్ల పాటి శ్రీనివాస్,సిపిఐఎం నాయకు లు దేవరం వెంకటరెడ్డి, సామాజిక కార్యకర్త గంధం సైదులు,వుప్పుల జానికిరెడ్డి,కాసర్ల కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

**కోదాడటౌన్:** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల ద్వారా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు , టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మి నారాయణ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. కోదాడ పట్టణంలోని ఆయాజ్ నగర్ 29, 35 నయనగర్ 13వ వార్డులో ఆర్డీవో ఆర్ సూర్యనారాయణతో కలిసి రేషన్ డీలర్లు రామ్మూర్తి, యోగానందం, అశోక్, రాజేందర్, శ్రీనివాస్ రేషన్ షాపులో లబ్దిదారులకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిటి రామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మాజీ సర్పంచ్ పార సీతయ్య, టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ కెఎల్ ఎన్ ప్రసాద్, వార్డు మహిళా నాయకురాలు నాగమల్లేశ్వరి, మాజీ వార్డు సభ్యులు డాక్టర్ బ్రహ్మం, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

**చింతలపాలెం:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చింతలపాలెం మండల కేంద్రంతో పాటు మండలంలోని కిష్టపట్టె గ్రామాలైన తమ్మారం, నక్కగూడెం, చింత్రియాల, రేబల్లె గ్రామాల చౌక ధరల దుకాణం నందు మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కూడా మంచి భోజనాన్ని అందించాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల శ్రీనివాసరెడ్డి, తోట అంజయ్య, మాజీ ఎంపీపీ జామచొక్లా నాయక్, సీతారెడ్డి, సేనారెడ్డి, మహిళా నాయకురాలు బోధ లక్ష్మి, దొంగల కార్తీక్, శంకరాచారి, గడ్డం వెంకటరెడ్డి, తొండపు శ్రీనివాసరెడ్డి, సంగు సైది హుస్సేన్, డీలర్లు సాలార్, కొండలు, ఆంజనేయులు, తిరుపతిరావు, అంజి, బత్తుల సైదిరెడ్డి, గడ్డం రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్:** సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం నుండి మొదలైంది. జిల్లాలో 80 శాతం రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా చేశారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు నెల మొత్తం బియ్యం తీసుకునేలా ఏర్పాట చేశారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 610 చౌక దుకాణాలు ఉన్నాయి. 3 లక్షల 25 వేల 235 ,మంది లబ్ధిదారులు ఉన్నారు. 5 లక్షల 99 వేల 239 మెట్రిక్ టన్నుల బియ్యం లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉంటుంది. హుజూర్నగర్ పట్టణంలో పలు వార్డులలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**నేరేడుచర్ల:** స్థానిక విద్యానగర్లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి సన్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ నాగయ్య, గజ్జల కోటేశ్వరరావు, కొనతం అప్పి రెడ్డి, ఇంజమూరి శ్రీకాంత్, బంగారు బాబు, కార్తీక్, సతీష్, పున్నయ్య, పొన్నం సుఖేందర్ గౌడ్, మహిళలు రమాదేవి ,మల్లమ్మ మంగమ్మ, చంద్రమ్మ, పందిరి పద్మమ్మ ,ఆదెమ్మ, నాగమ్మ బాపట్ల రాములు, తులసి తదితరులు పాల్గొన్నారు.


**తిరుమలగిరి:** మండల కేంద్రంలోని రేషన్ షాప్-5లో సన్న బియ్యం పంపిణీని ఎమ్మెల్యే మందుల ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య, మండల తహసిల్దార్ హరిప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, నాయకులు పత్తేపురం సుధాకర్, హీరు నాయక్,కిస్టు నాయక్, ప్రేమ్ ప్రసాద్ నాయక్, రామోజీ నాయక్, డీలర్ సోమ లక్ష్మయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అలాగే..** మండలంలోని తాటిపాముల గ్రామంలో సన్నబియ్యం పంపిణీని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల చేరికల కమిటీ చైర్మన్ ఎర్ర యాదగిరి, వేముల రాములు,కే.అంజయ్య,జాటోత్ సంజయ్,తాటిపాముల చింతయ్య, బట్టమేకల ఐలయ్య,పానుగుళ్ళ లింగయ్య, పాలబిందెల రాజు పాల్గొన్నారు.

## భువనగిరి నియోజకవర్గానికి రూ.56.18 కోట్ల నిధులు మంజూరు

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి నియోజకవర్గానికి హెచ్‌ఎండీఏ నుంచి రూ.56.18 కోట్లు మంజూరైనట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీకి సీసీరోడ్లకు గాను రూ.5.80 కోట్లు, భువనగిరి మున్సిపాలిటీలో ఇంటర్నల్ రోడ్లు, డ్రయినేజీ, ఇతరవర్క్‌లకు గాను రూ.7.80 కోట్లు, పోచంపల్లి మున్సిపాలిటీకి రూ.7.90 కోట్లు, భువనగిరి మండలంలో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ, సీసీరోడ్ల నిర్మాణాలకు రూ.9.50 కోట్లు, బీబీనగర్ మండలానికి రూ.16.08 కోట్లు, పోచంపల్లి సీసీరోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణానికి రూ.9.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.

## డాక్టర్ మొరిగాడి వెంకటేశ్‌గౌడ్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల, ఆలేరు పట్టణానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ధర్మకర్త మొరిగాడి వెంకటేష్‌గౌడ్‌కు ఆధ్యాత్మిక, సామాజిక సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు.ఆలేరు పట్టణంలో మంగళవారం ప్రముఖులు మంగ నర్సింహులు, సుదగాని సత్యరాజయ్యగౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ మొరిగాడి వెంకటేశ్‌ను శాలువాతో సన్మానం చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంతం కృష్ణ, జింకల రామకృష్ణ,దుపటి వెంకటేష్, పులిపలుపుల మహేష్ గౌడ్,శికిలం శ్రీనివాస్,జుకంటి ఉప్పలయ్య,కృష్ణ , బింగి సత్యనారాయణ,కొత్వాల్ లక్ష్మణ్, గొట్టిపాముల భాస్కర్, కళ్లెం జితేందర్,సిలివేరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. పోలీసులు వారిని అరెస్టు చేసిన సందర్భంగా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడారు. హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కల్లూరి



చౌటుప్పల్‌లో..

మల్లేశంను, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహను, పలువురిని మంగళవారం తెల్లవారుజామున వారి ఇంటి వద్దనే అదుపులో తీసుకొని అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిని జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ సీపీఐ(ఎం) నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు.గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడం ఎలా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్



ఆలేరులో..

యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులా?**

**భువనగిరి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం అమ్మొద్దని నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ అన్నారు. సోమవారం భువనగిరి జిల్లాకేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని వేలంపాట విరమించుకోవాలని, ప్రభుత్వం నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం యొక్క వైఖర్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు.అర్ధరాత్రి నుండి ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా వ్యాప్తంగా నాయకులను వలిగొండ ,ఆలేరు, రామన్నపేట, బొమ్మలరామారం, పోచంపల్లి, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు, వారిని వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ అధ్యక్షులు నేహాల్, జిల్లా కమిటీ



భువనగిరిలో..

సభ్యులు భవాని శంకర్, పట్టణ నాయకులు శ్రీవర్,అభినవ్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్‌రూరల్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం ఆపాలని నిరసిస్తూ డీవైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘా నాయకులను వారివారి ఇండ్ల వద్ద పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు,మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు, బండారు విక్రమ్, నాయకులు మణికంఠ, కార్తీక్, వరుణ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి ప్రకాష్,తీగుళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



భువనగిరిలో..

**మోటకొండూరు** :మండలంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు చెరుకుఅనిల్, చీరాల ఉపేందర్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

**ఆత్మకూరు ఎం :** హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో దిగ్బంధించడం రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యకు పాల్పడుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు.పోలీసులు సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వేములభిక్షం, నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య కట్టెకోల ప్రభాకర్‌లను అక్రమంగా అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్ లో దిగ్బంధించారు.

**ఆలేరుటౌన్:** పట్టణంలో సీపీఐ(ఎం), కేవీపీఎస్,



భువనగిరిలో..

ఎస్ఎఫ్ఐ, ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టయిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గసభ్యులు జూకంటిపౌల్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గ్యార అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం పటేల్‌గూడెం గ్రామ శాఖ కార్యదర్శి గ్యార సోమయ్య,గిరిజన సంఘం నాయకుడు కేతావత్ భీమానాయక్ ఉన్నారు.

**వలిగొండ:** మండలంలో సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసోళ్ల నరేందర్ ఉన్నారు.

**బీబీనగర్:** మండలంలో అరెస్టయిన వారిలో సీపీఐ(ఎం) మండలనాయకులు ఓవల్దాస్ హరికృష్ణ, లోకదాస్ పవన్, దండబోయిన శ్రీశైలం ఉన్నారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం క్యాంపు ఆఫీస్ ముట్టడికి వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం



రామన్నపేటలో..

హేయమైన చర్య అన్నారు.

**వలిగొండరూరల్:** మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి నాయకుల పై జరిగిన అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల పాలన సాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుల వేముల జ్యోతిబసు, బుగ్గ ఉదయ్ కిరణ్, దొడ్డి రాము వరికుప్పల సాయి, జశ్వంత్, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిటౌన్:** మోత్కూరు మండలంలో సీపీఐ(ఎం) నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. తరలించారు. ఈ



వలిగొండలో..

కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లుయాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

**రామన్నపేట:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై దాడిని చేయడం సరికాదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనంఉపేందర్, కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, బోయినిఆనంద్, కల్లూరి నగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయినవిజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, నాయకులు నీల ఐలయ్య, గంటెపాక శివకుమార్, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రవణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్, మేడి గణేష్, మునికుంట్ల లెనిన్, అంబటి మల్లారెడ్డి, ఎర్రరవీందర్, శానగొండ వెంకటేశ్వర్లు, పాల్వంచ జగతయ్య, సత్యం, జనపాల లక్ష్మణ్, తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'పోరుబాట' విజయవంతం

- 15 మండలాలు ఆరు మున్సిపాలిటీలలో కొనసాగిన పోరుబాట
- 'నవతెలంగాణ'తో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

ప్రజాసమస్యలు తెలుసుకోవడం, ఆ సమస్యలను పరిష్కరించదానికి పోరుబాట కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లాలో విజయవంతంగా కొనసాగింది మార్చి నెలలో 15 మండలాలు ఆరు మున్సిపాలిటీలలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పిలుపుమేరకు నాయకత్వము కార్యకర్తలు కదిలి ప్రజలను కలిసి వారిని చైతన్యవంతం చేయదానికి కృషి చేశారు.2005 గ్రామాలలో వార్డులలో సిపిఎం కార్యకర్తలు ప్రజలను కలిశారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో తమ నిరసన గళాన్ని విప్పారు.

**పాదయాత్రలు.**

పోరుబాటల్లో భాగంగా పలు గ్రామాలలో సీపీఐ(ఎం) శ్రేణులు పర్యటించి అక్కడే బస చేశారు రామన్నపేట లో 175 కిలోమీటర్లు 24 గ్రామాలలో ఆరు రోజులపాటు పాదయాత్ర చేశారు. ప్రతి గ్రామంలో సభలు నిర్వహించారు.ఆలేరు మండల మున్సిపాలిటీ పరిధిలో పాదయాత్ర నిర్వహించారు.పోచంపల్లి మండలంలో రుద్రవెల్లి ఇతర సమస్యల పరిష్కరించాలని పాదయాత్ర నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.చౌటుప్పల్ పంతంగి గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వలిగొండ మండలం తుర్కపల్లి నుండి కేచపల్లికి రోడ్లు వేయాలని తహసీల్దార్ కార్యాలయం వరకు సైకిల్ మోటార్‌యాత్ర నిర్వహించారు. భువనగిరి మున్సిపాలిటీలో రోడ్ల సమస్యను నీటి మంచినీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో సీపీఐ(ఎం) చేసిన పోరుబాటకు ప్రజల మన్ననలను పొందింది.ప్రజలు తమ సమస్యలను విన్నవించడమే కాకుండా వారు పోరు బాటలో పాల్గొని సీపీఐ(ఎం) శ్రేణులను ఆశీర్వదించారు.ప్రజాసమస్యలు తెలుసుకోవడం, వాటిని వెలికితీయడం, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం, వాటి పరిష్కారం కృషి చేయడం సీపీఐ(ఎం)కే సాధ్యమని పలు గ్రామాలలో మహిళలు, ముఖ్య ంగా యువకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ 'నవతెలంగాణ'తో మాట్లాడారు.

**పోరుబాటలో ఏ సమస్యలను గుర్తించారు?**

పోరుబాట సందర్భంగా క్షేత్రస్థాయిలో సీపీఐ(ఎం) శ్రేణులు పర్యటించడంతో సామూహిక సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలు గుర్తించామన్నారు.సామూహిక సమస్యలలో గోదావరి జలాలు,మూసీప్రక్షాళన, వైద్యం, ఆరోగ్యం, వైద్య సిబ్బంది కొరత జిల్లా కేంద్ర ఆస్పత్రి ఎయ్స్ ఉపాధి హామీ సమస్యలు గుర్తించామన్నారు అందులో ముఖ్యంగా సబ్ సెంటర్లు పనిచేయడం లేదన్నారు. పూర్తిస్థాయిలో ఎయిమ్స్ లో సేవలు అందడం లేదన్నారు.భూ సమస్యలు అందులో ఇంటి స్థలాలు పట్టాదార్ పాస్ పుస్తకాలు, ప్రభుత్వ భూముల కబ్జా ఇతర సమస్యలు గుర్తించామన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. రోడ్లు, మంచినీటి సమస్య హైదరాబాద్ పరిధిలోని ఎనిమిది మండలాలలో భూ పంపిణీకి నిషేధం విధించాలన్నారు. చిన్న నీటివనరుల సమస్య, బస్వాపురం ప్రాజెక్టు సమస్య అలానే ఉన్నాయన్నారు. బలవంతపు భూసేకరణ ఉందన్నారు. నిరుద్యోగ సమస్య లు ఉన్నాయన్నారు. వ్యక్తిగత సమస్యలలో ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఆహార భద్రత కార్డులు, తదితర సమస్యలు వెలికివచ్చాయన్నారు.వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

**మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు.?**

మహిళలు ఆరోగ్య సమస్యలు అధికంగా ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా మూసీకాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ఉపాధి హామీ చట్టంలో సరైన ఉపాధి దొరకడం లేదన్నారు. విద్యలో వెనుకబడిపోతున్నారని ఉన్నత విద్య పొందలేకపోతున్నారన్నారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మహిళా



కళాశాల లేకపోవడమే దీనికి కారణమన్నారు. బస్టాండ్‌ల్లో, రైల్వేస్టేషన్‌లలో పోలీసుల సంఖ్య పెంచాలని కోరారు.యువతకు స్కూటీల పథకం అమలు చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.కేంద్రంలోని బీజేపీ మహిళల కోసం చేసింది ఒక్కటి లేదన్నారు.వారిని ఈ దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**యువత ఎదుర్కొంటున్న సమస్యలు?**

జిల్లాలో యువత అనేక సమస్యల ఎదుర్కొంటున్నారని అందులో ఉపాధి సమస్య ఉందన్నారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం స్థానిక పరిశ్రమలలో స్థానికులకు అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య పూర్తి చేసిన విద్యార్థులు ఉపాధి లేకపోవడంతో చెడు వ్యసనాల గురవుతున్నారని వివరించారు గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ వలలు పడిపోతున్నారన్నారు దీనిని ప్రభుత్వం అరికట్టాలని కోరారు. విద్యార్థులను విద్యతో పాటు క్రీడారంగం వైపు ప్రయాణించేటట్లు చేయాలని వారిలో స్నేహభావం పెంపొందించాలన్నారు ప్రత్యేకమైన మోటివేషన్ క్లాసులు ఏర్పాటు చేయాలన్నారు.భూ సమస్య జిల్లాలో భూ సమస్య అధికంగా ఉందని ప్రభుత్వం గతంలో ఇచ్చిన భూములకు పట్టాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. చిన్న నీటిపారుదల కింద బస్వాపురం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు నేటికీ పూర్తిస్థాయిలో సహాయం అందని విషయం వెలుగులో కొచ్చిందన్నారు. సరైన సమయంలో వారికి ఆర్థికసాయం అందజేయకపోవడంతో మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారని తెలిపారు.

# ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి

- హెచ్‌సీయూ 400 ఎకరాల భూమిని వేలం వేయొద్దు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వేయొద్దని యూనివర్సిటీ విద్యార్థులు ,విద్యార్థి సంఘం నాయకులు చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటిస్తే రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం), ప్రజాసంఘాల నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని, అరెస్టులను ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం యూనివర్సిటీ ముందు నిర్వహించే ధర్నాకు జిల్లా నుండి ఎవరు వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసి అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని, దీని వ్యతిరేకిస్తూ నిన్న రాత్రి ఆందోళనలకు దిగిన యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై లాఠీచార్జి చేసి అమ్మా యిలను సైతం స్టేషన్‌లో నిర్బంధించడం దారుణమన్నారు.సభ్య సమాజం తలదించుకునేలా కాంగ్రెస్ ప్రజాపాలన ఉన్నదని విమర్శించారు.ప్రజల మీద, ప్రజా సమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే హెచ్‌సీయూ ఉన్న భూములను అమ్ముకునే ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలంలోని దంతూరు గ్రామానికి చెందిన సిద్ధగోని మల్లయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి రూ.34 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని మంజూరు చేశారు. మంగళవారం



అట్టి చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు గోరుగంటి రవీందర్ బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోటికుమార్, నాయకులు మాకోలుశ్రీనివాస్ యాదవ్,చంద్రయ్య, గోరుగంటి సాయికుమార్, బాలయ్య ,నరసమ్మ, శ్రీశైలం, అనిల్, గోపాల్,శివ,పవన్ పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపేయాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీయ విశ్వవిద్యాలయంకు చెందిన 400 ఎకరాలను ప్రభుత్వం భూముల అమ్మడాన్ని వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ఆ పార్టీ మండల కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. విశ్వవిద్యాలయం కు చెందిన భూములు యూనివర్సిటీకే చెందాలన్నారు.కారు చౌకగా ఆదానికి అమ్మే ప్రయత్నం చేస్తున్న భూములను నిలిపివేయాలని కోరారు.ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు మల్లేపల్లి లలిత,మండల కార్యదర్శివర్గ సభ్యులు చింతకాయల నరసింహ, పిట్టరాములు,జనిగల నరసింహ,ఐతరాజు గాలయ్య తదితరులు ఉన్నారు.

## మహనీయుల జయంతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

ఏప్రిల్ ఐదవ తేదీనుండి పద్నాలుగవ తేదీవరకు జరిగే మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయడం కోసం రూపొందించిన భీమ్ యాత్ర పోస్టర్లను కమిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు బట్టు రామచంద్రయ్య, దొనకొండ రాములు, కొత్త బాలరాజ్, కొల్లూరి రాజు, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, ఇటుకల దేవేందర్, బర్రె నరేష్, నాగరం శంకర్, అన్నంపట్ల కృష్ణ, బానోతు భాస్కర్ నాయక్, బాసాని మహేందర్, బొట్ల రమేష్, కానుకుంట్ల రమేష్ కోటి, రాజేష్‌నాయక్, అందే సాయి, బట్టు మురళి, మహేందర్, దర్గాయి గణేష్, ఎర్రవెల్లి నాగరాజు, గాయపాక పృథ్వీ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పేదలకు వరం

- డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

సన్న బియ్యం పేద ప్రజలకు వరమని నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మెన్ కుంభం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ ఏడో వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ డబ్బున్న ధనవంతులే సన్నబియ్యాన్ని తింటున్న తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్



ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలకు సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో 19 వేల 171 రేషన్ కార్డులు ఉన్నాయని, ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజుగౌడ్,తహసీల్దార్ శివకోటి హరికృష్ణ,చౌటుప్పల్ బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,బోయ దేవేందర్,సుర్వి నరసింహగౌడ్, మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల, కొయ్యడ సైదులుగౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్, నాయకులు బొంగు జంగయ్యగౌడ్, ఉప్పు భద్రయ్య, రామాలయ చైర్మెన్ బొబ్బిళ్ళ మురళి, పాశం సంజయ్‌బాబు,సతీష్,కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, రేషన్ డీలర్ గుమ్మడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సును గ్రామపంచాయతీ వరకు నడిపించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని గుజ్జ గ్రామం మీదగా నడుపుతున్న నల్లగొండ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సును గ్రామపంచాయతీ వరకు వచ్చి తిరిగి వెళ్ళిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్ దోడ యాదిరెడ్డి కోరారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ వరకు రాకుండా రోడ్డు మీదుగా వెళ్లడంతో విద్యార్థులు,వృద్ధులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఏప్రిల్ ఒకటి నుంచి 4వరకు గుజ్జ గ్రామంలో జరగనున్న చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా వివిధ గ్రామాల నుంచి బంధువులు వందలాదిగా తరలివస్తారన్నారు.పిల్లాపాపలు,లగేజీలతో వచ్చే బంధువుల సౌకర్యార్థం బస్సును గ్రామం లోపలికి వచ్చేవిధంగా చూడాలన్నారు.గతంలో అనేకసార్లు నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు.

## హెచ్‌సీయూ భూములను వేలం వేయొద్దు

నవతెలంగాణ-ఆలేరుటౌన్




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం రాష్ట్ర ప్రభుత్వం భేషరతుగా నిలిపివేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి దూపటి వెంకటేష్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం సూదగాని సత్యరాజయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వేయొద్దని పోరాటం నిర్వహిస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను, విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం ప్రజాపాలన ప్రభుత్వం ఎట్లవుతదో పాలకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్, నాయకులు గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కరువుపై నోరుమెదపని పాలకులు

**రాజపేట :** కరువు పై నోరు మెదపకుండా పాలకులు తప్పించుకుంటున్నారని రైతు నోట్లో మట్టి కొడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆరోపించారు. మంగళవారం మండలంలోని నెమల గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. కరువుతో రైతులు హరిగోస పడుతున్నారని.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ పెద్దులు, కొత్త రాంరెడ్డి,నీలనర్సయ్య,పండుగ కిష్టయ్య,పొన్నం సిద్ధులు,జిడ్డి పెల్లి రాజిరెడ్డి, డొకెన రవి,కల్లూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన వనం బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-03 సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సీ బ్యాచ్ తోటి స్నేహితులు మంగళవారం బాలరాజు కుటుంబ సభ్యులకు రూ.52వేల ఫిక్స్ డిపాజిట్ ఫామ్‌ను ఆర్థికసహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పి.వెంకట



రమణా రెడ్డి, ఎస్ నర్సిరెడ్డి, ఏం గణేష్, ఎ శ్రీనివాస్ ండ్డి, సిహెచ్ నరేందరాచారి, సిహెచ్ శివకుమార్‌చారి, ఆర్.లింగస్వామి, పి.శ్రీధర్‌రెడ్డి, ఎ.రాజేందర్‌రెడ్డి, వనం సుదర్శన్, ఎన్.ప్రకాష్, ఎన్.రమేష్, సీహెచ్.రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఏప్రిల్ రెండవ తేదీన బుధవారం 10:30 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి బీసీ, ఇతర కులసంఘం నాయకులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నూతన వాటర్ ఫిల్టర్, అసంపూర్తిగా ఉన్న బీసీ కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయాలని, అవసరమున్న చోట సీసీరోడ్లు మంజురు చేయాలని, వ్యవసాయ బావుల వద్ద 2 నూతన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఉగ్గిదుర్గాప్రసాద్, కొండోజు రోహిత్ ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com



## ఎన్ఎస్ఎస్‌తో సమగ్ర వ్యక్తిత్వ వికాసం



నవతెలంగాణ న-కిరేకల్

జాతీయ సేవా పథకంలో వాలంటీరుగాప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ సమగ్ర వ్యక్తిత్వ వికాసం అలవడుతుందని ఎన్ఎస్ఎస్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డాక్టర్ పి. మద్దిలేటి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని ఒగోడు గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక సేవ శిబిరాన్ని మంగళవారం సందర్శించి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాలంటీరు తమకున్న ప్రతిభాపాటవాలను, సేవా దృక్పథాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. నర్సింహ మాట్లాడుతూ ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు సేవ, అధ్యయనం, అవగాహనా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి గ్రామస్థుల మన్ననలు పొందాలన్నారు. రెండవ రోజు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణాన్ని పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే హరిత, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# ఆ మోరీ తీస్తే అంత ఒట్టు...

- ఏండ్ల తరబడి ఆ మోరీలో పేరుకుపోయిన పూడిక
- పూడిక తీయకపోవడంతో మోరీ ఆనవాళ్లే కూలిపోయింది
- అధికారుల నిర్లక్ష్యానికి ఇదొక మచ్చుతునక.

ఆలనాపాలనా లేకపోతే ఎంతపెద్ద కట్టడమైనా ఆనవాళ్లు కోల్పోక తప్పదు. అచ్చం అలాంటిదే రామన్నపేట మండలకేంద్రంలోని బీసీ కాలనీలో చోటుచేసుకుంది. అధికారుల నిర్లక్ష్య ఫలితంగా 15, 20 సంవత్సరాలు పనిలో ఉండాల్సిన మోరీ ఆనవాళ్లు లేకుండా పోయి, ప్రజాధనం వృధా అయ్యిందని చెప్పక తప్పదు.

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలోని బీసీకాలనీ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుండి వెంకటరామయ్య చెరువు అలుగు వరకు ఐదు సంవత్సరాల కింద గ్రామ జ్యోతి పథకంలో భాగంగా రూ.10 లక్షల నిధులను వెచ్చించి సుమారు 400 నుంచి 500 మీటర్ల పొడవు, రెండున్నర ఫీట్ల వెడల్పుతో మురికికాలువను నిర్మించారు. నిర్మించిన నాటినుండి కేవలం ఒక్కసారంటే ఒక్కసారి మాత్రమే అందులో కూడికను తొలగించారు. ఆ తర్వాత నేటి వరకు తొలగించిన పాపాన పోకపోవడంతో మురికికాలువలో చెత్తాచెదారం పేరుకుపోయింది. మురికి కాల్వకు ఇరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయి ఆనవాళ్లు కోల్పోయే స్థితికి చేరుకుంది. అచ్చం ఇలాంటి మోరిని 9, 10ఏండ్ల కింద నీర్నెంల రోడ్డులోని బీసీకాలనీ చివర నుండి మామిళ్లపల్లి శంకరయ్య వ్యవసాయ పొలము వరకు సుమారు 5,6 లక్షల రూపాయలు వెచ్చించి, మురికి కాలువ నిర్మించారు.





నిర్మించిన నాటినుండి మూడేండ్ల కిందటి వరకు పూడిక తీయకపోవడంతో మురికి నీరు పారని పరిస్థితి నెలకొంది. ఆ మురికి నీరు మధ్యలోనే వేరే వారి భూమిలోకి చేరి ఒక మురికి గుంట ఏర్పడడంతో ఆ భూమి వారు గ్రామపంచాయతీ అధికారులకు అనేకమార్లు విన్నవించిన స్పందించకపోవడంతో మూడేండ్ల కింద మోరిలో పూడిక తీయాల్సింది పోయి, జేసీబీ కాల్వను తవ్వడంతో మురికి కాల్వ పూర్తిగా ధ్వంసమైంది. సుమారు రూ.5 లక్షల ప్రజాధనం వృధా అయిపోయింది. ఇప్పుడు ఆ మోరీ నిర్మించాలంటే సుమారు రూ.10 లక్షలు నిధులు అవసరం ఉంటుందని కాలనీవాసులు పేర్కొన్నారు. కాలువలో కూడికలు తీయకపోవడంతో దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు సైరా విహారం చేస్తున్నాయని కాలనీ వాసులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన మూరీలోని పూటికను తొలగించాలని కాలనీవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మండుతున్న పశుగ్రాసం ధరలు

- ట్రాక్టర్ వేరుశనగ కట్టె రూ.20వేలు
- ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా నుంచి తెచ్చుకుంటున్న రైతులు
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-పెద్దవూర

జిల్లాలో ఎండల తీవ్రత పెరగడంతో పచ్చిక బయళ్లలోని గడ్డి ఎండిపోయింది. గుట్టలు, అటవీ సమీప ప్రాంతాల్లో, సాగర్ కొండల ఎండు గడ్డికి ఆకతాయిలు నిప్పంటించడంతో సన్న జీవాలకు మేత దొరకని పరిస్థితి నెలకొంది. అరకొరగా ఉన్నా అప్పు చేసి తెచ్చుకుంటున్నారు. వేసవిలో పశువులను కాపాడుకునేందుకు గ్రాసం కొనుగోలు చేయక తప్పడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. బావుల కింద సాగైన వేరుశనగ, ఇతర పంటలకు నుంచి వచ్చే గ్రాసం ధరలు భారీగా పెరిగాయి. సన్న జీవాలకు మేతగా ఉపయోగపడే వేరుశనగ కట్టె ట్రాక్టరు రూ.15-20 వేల ధర పలుకుతోంది. పెద్దవూర, తిరుమలగిరి సాగర్, గుర్రం పూడ్, దేవరకొండ, వేంపల్లె ప్రాంతాల నుంచి రైతులు వేరుశనగ కట్టెను కొనుగోలు చేసి రవాణా ఖర్చులు భరించి తీసుకెళ్తున్నారు.



జిల్లా లో 13,24,326 గొర్రెలు, 3,53,370 మేకలు, 2,76,417 పాడి గేదెలు,, 1,00,588 పాడి ఆవులు న్నాయి. గత ఖరీఫ్ లోనూ వర్షాలు లేకపోవడంతో పంటలు చేతికందలేదు. దాంతో గ్రాసం కొరత ఏర్పడింది. గత ప్రభుత్వంలో పశువులకు కరవు పీడిత ప్రాంతాలలోని పశువులకు గ్రాసం, పశువుల దాణా ఉచితంగా ఇచ్చారు. జిల్లాలో అన్ని మండలాలలో పశుగ్రాసం కొరత తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని గుర్తించారు. కానీ నడి వేసవి వచ్చినప్పటికీ పశువులకు అవసరమైన గ్రాసం, పశువుల దాణా సరఫరా కాకపోతే ప్రత్యేకంగా గ్రాసం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడ నుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పక్కనే వున్న, పల్నాడు, గుంటూరు, జిల్లాల నుంచి ఎక్కువగా కొనుగోలచేసి తెచ్చుకునే అవకాశం ఉంది. వేసవిలో పశువులను కాపాడుకునేందుకు గ్రాసం కొనుగోలు చేయక తప్పడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.



## బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-బీబీనగర్

రుద్రవెల్లి - జూలూరు మధ్యన ఉన్న మూసి నదిపై బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని, అలాగే మండలంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని 27 డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్ ఉన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీని పేదలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాసరెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖం రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని 2వ రేషన్‌షాపులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో దొడ్డుబియ్యం దొడ్డి దారిన ప్రభుత్వానికే చేరేవన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం. పేదల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, మాజీ జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి వెంకటేశంగౌడ్, బుజ్జినాయక్, మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడిజంగారెడ్డి, ఉప్పలలింగాస్వామి, ప్రేమ్ చందర్‌రెడ్డి, రమణారెడ్డిపాల్గొన్నారు.

## యూపీఎస్‌కు వ్యతిరేకంగా బ్లాక్ డే

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఏప్రిల్ 1 నుండి అమలు కానున్న యూపీఎస్(యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్) ను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 1న బ్లాక్ డే కార్యక్రమాన్ని సోమవారం బాయ్స్ హై స్కూల్ కోదాడ నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. టీఎస్ సిపిఎస్ ఇయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు పాల్గొని మాట్లాడారు. సీపీఎస్, యూపీఎస్ విధానాల వల్ల ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ తర్వాత పొందే పెన్షన్‌కు భద్రత భరోసా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం లో భాగంగా ఏప్రిల్ 1, 2025 నుండి యుపిఎస్ విధానాన్ని అమలు చేయడాన్నీ తాము వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామని తెలిపారు. ఉద్యోగి 'వాటా సొమ్ము చెల్లింపు' లేనటువంటి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఎస్ సంఘం కోదాడ డివిజన్ బాధ్యులు సిరంగి ఏడుకొండలు, కే. కరుణాకర్, ఎస్.కె జబ్బార్, పి .ఎల్లయ్య, ఎం .జానకి రామ్, ఉయ్యాల నాగేశ్వరరావు, నిరసన కార్యక్రమానికి మద్దతుగా ఓ పి ఎస్ ఉపాధ్యాయులు, బాయ్స్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ గారు పాల్గొన్నారు.

## మేడారంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నవ తెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని మేడారం గ్రామంలో నూతనంగా కోటి రూపాయలతోనిర్మించిన సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ప్రారంభించారు, నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా మొదటి రోజు నేడు వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ, రేవూరి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకట రమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జున్నాబట్ల కిషోర్ శర్మల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనము, గోపూజ, రక్షాబంధనము, దీక్ష ధారణ, పంచాంగవ్యప్రాసన, అగ్ని మదన, అగ్ని ప్రతిష్ట, వాస్తు పూజ, వాస్తు హెూమము, పర్యగ్నికరణ, సర్వతోభద్ర మండపారాధనలు, హెూమములు, చతుర్వేద పారాయణాలు, విగ్రహాల ఊరేగింపు, మూలమంత్రాను ష్టానములు, మృత్యుగ్రహణ, అంకు రారోపణ, నీరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొనుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు, కట్ట రామారావు, కట్ట కృష్ణారావు, అరి బండి చిన్న సీతయ్య, అరి బండి భూషయ్య, పారేపల్లి సత్యనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు, నాగులపాటి శ్రీనివాస్, నల్లమల్ల శ్రీనివాస్, కట్ట ప్రసాద్, కట్టపరమయ్య, కట్ట మధు, నల్లమల రాకేష్, కట్ట చిన్న సీతయ్య పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం)నాయకుల అరెస్టులను ఖండించండి



నవతెలంగాణ కేతపల్లి

సీపీఐ(ఎం) నాయకుల అక్రమ అరెస్ట్ లను ఖండించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. మంగళవారం కేతపల్లి లో ఆ పార్టీ నాయకుల అరెస్టును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మామాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం వేయడం ప్రభుత్వం విరమించుకోవాలి అని అన్నారు . ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలనంటు నిర్బంధాలు ప్రయోగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని సూచించారు . అరెస్టు చేసి కేతేపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల నాయకులు వెంకన్న ఉన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్‌ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ కోచింగ్ ను ఏప్రిల్ 4 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆచార్య ఐఐటి అకాడమీ నిర్వాహకులు మాథ్స్ వినోబారెడ్డి అన్నారు. ఎంతోమంది విద్యార్థులను జీరో నుండి హీరోగా మార్చిన మా ఆచార్య ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బేసిక్స్, ఐఐటి, జే.ఈ.ఈ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 9848418201 కు కాల్ చేసి మీ యొక్క విద్యార్థిని, విద్యార్థుల పేర్లు ను నమోదు చేసుకోవాలని కోరారు.

## వ్యవసాయ కార్మికునికి 25 కిలోల సన్న బియ్యం ఇవ్వాలి

- వృకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవ తెలంగాణా -క్లాక్ టవర్



ప్రతి వ్యవసాయ కార్మికునికీ 25 కిలోల సన్న బియ్యం ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో, ఐలయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది నెల అంతా ఆరు కిలో సరిపోవని వ్యక్తికి 25 కిలోలు చొప్పున ఇస్తే మనిషి జీవించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉపాధి కార్మికులకు రెండు నెలల పెండింగ్ బిల్లులు ఉన్నాయని చట్టంలో పనిచేసిన కూలీలకు 15 రోజులకు ఒకసారి వేతనాలు ఇవ్వాలని ఉన్న కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం మూలంగా చేసిన పనులకు డబ్బులు ఇవ్వలేని స్థితి ఏర్పడిందని పెండింగ్ బిల్లులు పెద్ద ఎత్తున ఉండడం మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడకుండా రాష్ట్ర బడ్జెట్లో 15% ఉపాధికి నిధులు కేటాయించాలని ఎండలు తీవ్రతరమైన నేపథ్యంలో రెండు పూటలు పనిచేయాలనె విధానానికి స్వస్తిపలికి ఒక్కపూట పని పెట్టాలని పనిచేసే చోట కనీసం సౌకర్యాలైన నీరు నీడ మెడికల్ కిట్టు లాంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా కింద 12,500 ప్రతి కుటుంబానికి ఇస్తానని చెప్పి నేటికీ సంవత్సరం , నాలుగు నెలలు గడిచిన ఇవ్వలేదని వెంటనే ఆత్మీయ భరోసా తోపాటు 50 ఏళ్ల నిండిన వ్యవసాయ కార్మికులందరికీ వెంటనే పెన్షన్లు ఇచ్చి వ్యవసాయ కార్మికులు ఆదుకోవాలని అన్నారు లివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దండంపల్లి సరోజ కత్తుల లింగస్వామి. ఉడుగుండ్ల రాములు .ఆర్ రవి నాయక్. చింతపల్లి లూర్దు మారయ్య. సుకన్యలి తదితరులు పాల్గొన్నారు

## సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందజేయడానికి బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని సంవత్సర షాప్ నెంబర్ 3 వద్ద ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో కృష్ణారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం ఏనాడు పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన చేయలేదని ఆరోపించారు. కూలిపోయే ప్రాజెక్టుల మీద డబ్బును ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలను 40 శాతానికి పైగా పెంచారని గుర్తుచేశారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, ,తంగెళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీచైర్మెన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బిస్కుంట్ల సత్యనారాయణ, బెండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వెన్న నిఖిల్ రెడ్డి విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వెన్న రవితేజ రెడ్డి తమ్ముడు వెన్న నిఖిల్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద్ గ్రామ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రం లో వెన్న నిఖిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని, స్మారక వనాన్ని జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. వెన్న నిఖిల్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని అన్నారు. అనంతరం నిఖిల్ రెడ్డి తల్లిదండ్రులు వెన్న సతీష్ రెడ్డి మాధవిలు, సోదరుడు రవితేజ రెడ్డి లు పాల్గొని నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్, ఆకుల లవకుశ, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, జీడి భిక్షం, నెమ్మది భిక్షం, సవరాల సత్యనారాయణ, తహెర్ పాషా, బూర బాలసైదులు, వల్దాసు జాని, బత్తుల జాని, గాలి సాయి కిరణ్, ఈదుల యాదగిరి, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## కల్యాణ వేడుకలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం నందు శ్రీరామనవమిని పురస్కరించుకొని నిర్వహించే శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మెన్‌నాయని మాధవరెడ్డి కోరారు.. మంగళవారం ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు కళ్యాణం అనంతరం వచ్చినటువంటి భక్తులకు తీర్థప్రాదాలు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం పట్టణంలో రథోత్సవం వేడుకలను నిర్వహించడం లేదని స్వామివారిని పల్లకిపై ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు. వచ్చే సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం రథోత్సవం వేడుకలను నిర్వహించే విధంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రజల నిర్ణయం తీసుకొని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నీలం లక్ష్మయ్య బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, బూడిద వెంకటయ్య, రావుల సత్యం, కుంభం యాదగిరి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన వైస్ చైర్మెన్

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వ ఆదేశానుసారం ఉగాది కానుకగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామంలో మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు, మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి, ఇబ్రహీం గ్రామ పెద్దలు, యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలపై.. ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

- పింక్ మీడియా అసత్యప్రచారాన్ని నమ్మొద్దు
- ఆ ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కార్యకర్తలదే
- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో జై బాపు, జైభీం, జై సంవిధాన్ అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కార్యక్రమ ఇన్‌చార్జి బొజ్జ సంధ్యారెడ్డి ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడారు. భారతరాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులే ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్రగ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ అణగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్‌షా అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటీగా అమలు చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్‌మీడియా ద్వారా విషం చిమ్ముతుందని విమర్శించారు. యాదగిరిగుట్ట పట్టణం, మండలంలో కాంగ్రెస్ నాయకులు అధైర్యపడకుండా ముందుకుసాగాలన్నారు. అధికారం వచ్చిందని ఇంట్లో ఎవరు ఉండకుండా ప్రజల్లో ఉండాలన్నారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా అధికారులు, మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డి, నార్మాక్స్ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుంబల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్, చీర శ్రీశైలం, ఎరుకల హేమేందర్, శీలం కస్తూరి, కానుగు బాలరాజ్ ,గుండ్లపల్లి భరత్ ముక్కర్ల మల్లేశం, బూడిద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం మాఫియా బంద్

- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ బియ్యం మాఫియా బంద్ అయిపోయిందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని 7వ, 25వ, 4వ వార్డులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రెండు కోట్ల 81 లక్షల మంది లబ్ధిదారులు రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందుకుంటున్నారని అన్నారు. గతంలో పదివేల 640 కోట్ల రూపాయలు వెచ్చించి దొడ్డు బియ్యానికి ఖర్చు చేసేవారని పేర్కొన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి నియోజకవర్గంలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ప్రజల కోసమే పని చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుంభం రాజేందర్ రేణుక, కోడి శివ యాదవ్, కోల నాగరాజు, సిరివెళ్ల శబరి, మకట్ లాలు, మధ్యబోయిన శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీదిమళ్ళ దామోదర్ రెడ్డి, రేషన్ డీలర్ పర్వతపు రాంబ్రహ్మం, దైద రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

## మన పరిసరాల పరిశుభ్రత ముఖ్యం



నవ తెలంగాణ-ఆత్మకూరు ఎస్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల వారి జాతీయసేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని ఏనుభాముల గ్రామంలో మంగళవారం 2వ రోజు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక శిబిరం ముఖ్య ఉద్దేశం గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అనారోగ్యాలు కలగకుండా ఉంటారని విద్యార్థులు ఈ సందర్భంగా తెలియజేశారు. మంగళ వారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏనుబాముల గ్రామంలో స్కూలు లో ఉన్న ఓపెన్ జిమ్ మరియు పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తను శుభ్రపరిచారు. పరిసరాల శుభ్రత పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్లు సింగు మధుసూదన్, ఎం.సృజన, జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ యాదవ్, నాగరాజు, శ్రీవల్లి, దీపిక, భాను, కరుణాకర్, సంధ్య, మరియు కార్యక్రమా వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో ప్రతిభ చాటిన యరగాని నవీన్ గౌడ్



నవతెలంగాణ-హుజూర్ నగర్

ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగాని నవీన్ గౌడ్ 472 మార్కులతో 210 ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచాడు. చిన్నప్పటి నుంచి చదువుల్లో చురుకుగా ఉండే నవీన్ గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ యరగాని గురవయ్య, జయలక్ష్మి మరియు. యరగాని గురవయ్య మిత్రులు, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, డిసిసి మాజీ కార్యదర్శి ఐల వెంకన్న గౌడ్ హర్షం వ్యక్తం చేశారు..నవీన్ ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు హుజూర్ నగర్ పట్టణంలో,8 నుంచి 10 వరకు నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలో, ఇంటర్ విజయవాడలో, ఐఐటి ముంబైలో విద్యనభ్యసించాడు. గ్రూప్-1లో ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు, పట్టణ ప్రముఖులు నవీన్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో నవీన్ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దీవించారు.

# సన్నబియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలుస్తుంది

- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



సీఎం రేవంత్‌రెడ్డి ఉగాది పర్వదినాన ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచే పతకమని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.మంగళవారం యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఫంక్షన్‌హాల్‌లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు.పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. రూ. 210 కోట్లతో గంధమల్లతో పాటు బస్వా పురం పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు.రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. మహిళల కోసం ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కోసం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందన్నారు.ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం రూ. 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి రూ.500కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని తెలిపారు.నీళ్లు ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమన్నారు. పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని , పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, అదేవిధంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు.కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా ఈరోజు సన్న బియ్యం అందుకోబోతున్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్లు అంటే మహిళా, మహిళ అనేది ఇంటికి ఒక బాధ్యత, ఇంట్లో ప్రతి బాధ్యతలను అన్ని మహిళలకే తెలుసు కాబట్టి గతంలో పరిస్థితి ఇప్పుడు పరిస్థిది ఆలోచించి దొడ్డు బియ్యం తినలేక పేద ప్రజల ఇబ్బందులను గమనించి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందించి పేదలు కడుపు నిండా అన్నం తినే కార్యక్రమం ప్రారంభించడంజరిగిందన్నారు..జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పం ప్రభుత్వ ఆశయమన్నారు.మన జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 16 వేల 904 రేషన్ కార్డుల ద్వారా 6లక్షల 76 వేల 188 మంది లబ్దిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ అందిస్తున్నామన్నారు..అనంతరం ఆలేరు నియోజకవర్గం లో స్వయం సహాయక సంఘాలు 4028 ఉన్నాయని, బ్యాంక్ లింకేజి రూ 249.92 కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ చైతన్య మహేందర్‌రెడ్డి ,మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,డీసీఎస్ఓ వనజాత,డీఎం సివిల్ సప్లై హరికృష్ణ, సంబంధిత తహసీల్దార్లు ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## మదురైలో సీపీఐ(ఎం) 24వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) 24వ అఖిలభారత మహాసభలు ఈ నెల 2 నుంచి 6 వరకు తమిళనాడు రాష్ట్రంలోని మదురై పట్టణంలో జరగనున్నాయని, మహాభలను జయప్రదంచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి కోరారు. ఈ జాతీయ మహాసభలకు 29 రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన 700 మంది ప్రతినిధులు, పరిశీలకులుగా హాజరవుతున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.దేశంలోబీజేపీ పాలనలో హిందుత్వ, కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాలు ప్రజల జీవన పరిస్థితుల్ని దారుణంగా దెబ్బతీస్తుంది. ఆ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు,కర్షకులు అన్ని పరకాల ప్రజలు ప్రతిఘటన కు కోరుకుంటూ ఉద్యమాలు చేస్తున్నారు. అంతర్జాతీయంగా అమెరికాలో ట్రంపు గత రెండు నెలల కాలంలో అల్లకల్లోల పరిస్థితులను సృష్టిస్తున్నాడు. తన సామ్రాజ్యవాదం ప్రతిష్టను పెంచుకోవడానికి నాటు దేశాలతో పాటు ఇతర దేశాలపై తన ఆర్థిక సంపద కోసము దోపిడీ చేయడానికి వైరుధ్యాలు, ఆంక్షలు పెట్టి దోచుకొని విధానాలపై అంతర్జాతీయ పరిస్థితులపై మహాసభ చర్చించి నూతన పరిస్థితి పై తాజా నిర్ణయాలు తీసుకుంటుందని వారు అన్నారు. దేశంలో బిజెపిని హిందుత్వ శక్తులను ప్రజల నుండి వేరుచేసి ఓడించాలంటే వాటిపై నూతన రాజకీయ ఫలితాలు మహాసభలో చర్చిస్తారు మోడీ సర్కార్ 11 సంవత్సరాల పాలన అభివృద్ధి నిరోధక మతోన్మాద నియంతృత్వ శక్తులను నయాపాసిస్టు బడా కార్పొరేట్లతో చేతులు కలిపి నా వాటిపై పోరాటాలు ప్రతిఘటనలు లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఏకం చేసే విషయాలపై చర్చలు జరగనున్నాయి కార్మిక వర్గం రైతాంగం మహిళ యువజన విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేయటానికి కార్యాచరణ రూపుదిద్దుకోవటం జరుగుతుందని వారన్నారు పోరాటాలు ప్రతిఘటనలు తీవ్రతరం చేయటానికి దేశవ్యాప్తంగా శక్తివంతమైన పార్టీని నిర్మించడానికి విస్తృత చేయడానికి పార్టీ నిర్ణయించిన రాజకీయ సైద్ధాంతిక కర్తవ్యాలను పార్టీ మహాసభ చర్చించి పార్టీని బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపు తీద్దునున్నది దేశవ్యాప్తంగా వామపక్ష ప్రజాస్వామిక లౌకిక శక్తులను ఏకతాటిపైకి తీసుకురావడానికి ప్రత్యామ్నాయ ఏజెండాను మార్గదర్శకాలు తయారు చేస్తారని పేర్కొన్నారు .నల్లగొండ జిల్లా నుండి జాతీయ మహాసభలో ప్రతినిధులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి , జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రతినిధులుగా ఉన్నారు. పరిశీలకు రాలిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ ప్రభావతి పాల్గొంటున్నారని తెలిపారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు

నవతెలంగాణ-రామన్నపేట

భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిములన్ని పూర్తి చేసి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కేజేభవన్‌లో నిర్వహించిన పట్టణ భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమబోర్డు ద్వారా లేబర్ కార్యాలయాల్లో అందించే క్లయిమ్‌లు పెండింగ్‌లో ఉండడంతో రోజుల తరబడి తిరగాల్సి వస్తుందన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో కార్మికులకు కేటాయించిన నిధులను పరిపూర్ణంగా కార్మికులకే ఖర్చు చేయాలని కోరారు.పక్కదారి పట్టించొద్దని, నూతన లేబర్ కార్డులు, రెన్యూవల్స్ ఆన్లైన్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు తరిగొప్పుల వెంకట్‌రెడ్డి, రాసాలా రమేష్, గొరిగే ఆది మల్లేష్, బక్కీరు చెన్నయ్య నూకల సైదులు, అంకమరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో అంబులెన్స్ విరాళం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

సమాజ సంక్షేమానికి తను నిరంతరం నిబద్ధతతో హెచ్ఎస్ఐఎల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫౌండేషన్ ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ భువనగిరి ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా ఏరియాస్పత్రికి టాటా వింగర్ అంబులెన్స్ విరాళంగా ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ ఒడ్డి సమక్షంలో మంగళవారం అందజేశారు.ఆ అంబులెన్స్ వాహన తాళాలను ఆసుత్రి సిబ్బందికి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధికారికంగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఫౌండేషన్ ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రభుత్వ సేవలను బలోపేతం చేయడంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతను ప్రశంసించారు.ఈ అంబులెన్స్ పేద ప్రజలకుఅత్యవసర సమయాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ రాజారాం మాట్లాడుతూ ఈ విరాళం ఇచ్చినందుకు గ్లాస్ ఫ్యాక్టరీకి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అత్యవసర సమయంలో రోగులను తరలించడంలో ఆస్పత్రి ఎదుర్కొంటున్న సవాళ్లను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తరపున సీనియర్ వీపీ గోవిందుజీరాయ్, ఏపీపీఆర్ మయాంక్ పటాక్, జీఎం శివరాం , శ్రీధర్, నరేష్, రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే పథకం

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ షాపుల్లో ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకం చరిత్ర లో నిలిచిపోయిన పథకం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలో మూడు కోట్ల మంది పేదలు సన్న బియ్యంతో మూడు పూటలా ఆహారం తింటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి రజిత, బీబీనగర్ డిప్యూటీ తహసీల్దార్ భగత్, పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ గడ్డం బాలకృష్ణగౌడ్, పంజాల రామాంజనేయులుగౌడ్, గోలి పింగళ్ రెడ్డి, గోలి నరేందర్‌రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

జరగబోయే మంత్రివర్గంలో ముదిరాజ్‌లకు స్థానం కల్పించాలని తెలంగాణ ముదిరాజు మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టి శ్రీనివాసులు కోరారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఓట్లు ఆయా పార్టీలకు అవసరం ఉందన్నారు. కానీ ముదిరాజ్‌లను పట్టించుకునే పాపాన పోవడం లేదన్నారు.ఆయా పార్టీలు అన్యాయం చేశారని ఆరోపించారు. బీసీ డీ నుండి బీసీఏలోకి మార్చి ముదిరాజులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రభుత్వాలు ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## 'ఉపాధి' వేతనం రూ.7 పెంచడం కూలీలను అవమానించడమే

వృకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవ తెలంగాణ-సూర్యాపేట



ఆహార వస్తువుల ధరలు 11శాతం, నిరుద్యోగం రేటు ఏడు శాతం పెరిగిందని చెప్పిన కేంద్ర ప్రభుత్వ గణాంకాలను పక్కనపెట్టి ఉపాధి కూలీల కనీస వేతనాన్ని ఏడు రూపాయలు పెంచడం గ్రామీణ పేదలను అవమానించడమే అవుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుతం ఉన్న వేతనంలో మూడో వంతు వేతనాన్ని అదనంగా పెంచుకున్నట్లు ఉపాధి కూలీల వేతనాన్ని కూడా సవరించి అదే మాదిరి పెంచాలని కోరారు. ఆహార ఉత్పత్తుల ద్రవయోల్బణం 11 శాతం పెరిగితే కూలీల వేతనాలను రెండు శాతానికి పెంచడం భారతదేశ సిగ్గుపడే అంశం అని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26000 లను అమలు చేయాలని చెప్పిన డైరెక్షన్ కూడా పార్లమెంట్ పరిగణలో తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు చేస్తున్నట్లు రోజు కూలి ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. 2022 నుండి 2025 మధ్య గోవాలో గరిష్టంగా 10.56శాతం వేతనం పెరిగి 400 రూపాయలకు చేరిందని అదే కాలంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో 3.02 శాతానికి మాత్రమే వేతనం పెరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో 300 రూపాయల నుండి 307 రూపాయలకు మాత్రమే పెరిగిందని వివరించారు. తక్షణమే కేంద్ర గ్రామీణ మంత్రిత్వ శాఖ పునరాలోచన చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని పట్టణ ప్రాంతాలకు పనిని విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, జిల్లా నాయకులు నల్ల మేకల అంజయ్య, కొల్లూరి బాబు, తీగల లింగయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం



ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవ తెలంగాణా -క్లాక్ టవర్

హెచ్‌సియూ భూములను అమ్మాలని చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించడం ఖాయమని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ,ఖమ్మంపాటి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సీఎం తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు.కార్పొరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వంహెచ్‌సియూ భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి లోకానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పిలుపునివ్వడంతో ఉలికిబడిన కాంగ్రెస్ ప్రభుత్వం నల్గొండ జిల్లా వ్యాప్తంగా , రాష్ట్ర వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచి ఎస్ఎఫ్ఐ నాయకులు ను అక్రమంగా అరెస్టు చేయడం పిరికిపంద చర్యని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకోండ, నాగార్జునసాగర్, తిరుమలగిరి, వేములపల్లి, పెద్ద వూర మండలాల్లో తక్షణమే అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**వేములపల్లి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల వేలాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను మంగళవారం డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ అకస్మాత్తుగా ప్రభుత్వం హెచ్ సి యు భూముల్లో బుల్డోజర్లతో చదును చేస్తుండడంతో అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా దౌర్జన్యం చేసి అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామిక మన్నారు.అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎస్పీని కలిసిన ఇంపాక్ట్ యాంటీ నార్కోటిక్స్ (డ్రగ్స్) బృందం

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ద్వారా హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో డి ఓ టి అవేర్నెస్ ట్రైనింగ్ శిక్షణ పొందిన నల్గొండ జిల్లాకు చెందిన డ్రగ్స్ అవేర్నెస్ సోల్జర్స్ నూనె సుదర్శన్, లొడంగి గోవర్ధన్, గూడూరు అంజిరెడ్డి, కోట్ల సాయికిరణ్, నారాయణ కవిత, కోట సరిత మంగళవారం నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ని కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నిరోధానికి అన్ని పాఠశాలల్లో అవేర్నెస్ క్లాసులు నిర్వహిస్తున్నాము. దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కల్పించాం. , ఇంపాక్ట్ నుండి మీరు కూడా సేవా కార్యక్రమాల్లో మరియు డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో సోల్జర్స్‌గా ఎంపిక కావడం చాలా సంతోషం.అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్ మాట్లాడుతూ...డ్రగ్స్ ను అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని మా వంతు సమాజ సేవలో ముందుంటాము అని చెప్పారు.

## కార్మిక మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఈనెల 14వ తేదీన నల్లగొండ పట్టణంలో జరగబోయేటటువంటి భవన నిర్మాణ ఇతర కార్మికుల ఏడవ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటిసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో ఏఐటీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటిసి ఆధ్వర్యంలో పోరాడి 1996లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు పని విధానంలో ఆన్లైన్ విధానం పెట్టడం వలన కార్మికులకు తీవ్ర ఇబ్బందులు జరుగుతుందని అన్నారు. 50 సంవత్సరాలు దాటినటువంటి ప్రతి కార్మికుడికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి. ఇంద్రయ్య, ఏ నగేష్, పి .యాదగిరి, బొడ్డుపల్లి బిక్షమయ్య, బి. సైదులు, ఎస్కే. జావేద్, కే. సైదులు, పి. ప్రకాష్, సిహెచ్. రాజు, శ్రీను, కే .వెంకటేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనేబేషరతుగా విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళనకు మద్దతుగా నిలవడం, ప్రజా సమస్యలపై పోరాడటం రాష్ట్ర ప్రభుత్వం సహించలేక, అక్రమ అరెస్టులు జరిపిస్తున్నారని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, ఈ అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను అణచలేవని స్పష్టం చేశారు.యూనివార్సిటీ 400ఎకరాలు భూముని అమ్మడం సిగ్గుచేటు అని అన్నారు. తక్షణమేజిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని, లేనిపక్షంలో సిపిఎం తీవ్ర ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

## ఇందిరమ్మ రాజ్యం ఇదేనా ?: సీఐటీయూ

నవ తెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400వందల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అమ్మి వేసే చర్యలను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థుల అక్రమ అరెస్టులు, నిర్బంధాన్ని ఖండిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం. రాంబాబు, నెమ్మది వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయాలను, నూతన విద్యా విధానం పేర విశ్వ విద్యాలయాలను, విద్యా వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి, కార్పరెట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తున్న ఈ తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వ బాట లోనే పయనిస్తుందని విమర్శించారు. యూనివర్సిటీ భూములను రక్షించాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే అమ్మటం అంటే పాము పిల్లలను పామే చంపిన విధంగా ఉందని పేర్కొన్నారు. జిల్లా లో సీఐటీయు నాయకుల్ని, ప్రజా సంఘాలను అక్రమ అరెస్టులు చేయటం మానుకొని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నడచు కోవాలని పేర్కొన్నారు. యూనివర్సిటీ భూములను కాపాడు కోవటం కోసం విద్యార్థులకు కార్మిక వర్గం అండగా ఉంటుందని తెలిపారు. భూములను అమ్మే చర్యలను మానుకోవాలని పేర్కొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం



తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక 48 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ప్రజల అభిష్టానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, వల్లాస్ దేవేందర్, అరవింద రెడ్డి, నేరెళ్ల మధు గౌడ్, సాజిద్ ఖాన్, ఉపేందర్, ఈర్ల వాసు, ఎస్కే మీరా, గోగుల సైదులు, భరత్ కోల వీరేందర్, సాయి ,రవి మహిళలు వార్డుప్రజలు పాల్గొన్నారు.


## నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవ తెలంగాణ- నకిరేకల్



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకాన్ని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా సీపీఐ(ఎం) చేపట్టిన ధర్నా ను విచ్ఛిన్నం చేస్తూ పోలీసులు సిపిఎం నాయకులను అరెస్టు చేయడం కేసులు నమోదు చేయడానికి నిరసిస్తూ ఈ నెల రెండున నకిరేకల్ పట్టణంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారుజామున రాచకొండ వెంకట్ గౌడ్ ను గృహనిర్బంధం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించకుండా ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## మునుగోడు సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షునిగా మారేష్



నవతెలంగాణ- మునుగోడు:

మునుగోడు సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షునిగా మారిషను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నారు . ఉపాధ్యక్షులుగా ఇరిగి లింగం , కార్యదర్శిగా యంపల్ల నరేష్ , ప్రధాన కార్యదర్శిగా జిల్లా సాగర్ , కోశాధికారిగా అందుగుల లింగస్వామి , సలహాదారులుగా కేషబోయిన మల్లేష్ , సహాయ కార్యదర్శిగా సింగం వెంకన్న తోపాటు సభ్యులుగా తోటకూరి నాగేష్ , మద్ది అంజయ్య , మెడబోయిన శంకర్, వర్కల సతీష్ , ఖమ్మంపాటి పరమేష్ , మేకల స్వామి లను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు మారేష్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన తహసీల్దార్

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ (18) లో ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు అందజేస్తున్న సన్న బియ్యం పంపిణీని తాసిల్దార్ బక్క శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కే.చంద్రశేఖర్,ఆర్ఐ పాండురంగారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మాజీ సర్పంచులు మాస నీలిమ చంద్రశేఖర్,జంగిలి లక్ష్మీ ప్రసన్న రవి,లూడదయ్య,కుంభం అనిల్ రెడ్డి,ఎలిమినేటి సత్తిరెడ్డి,పగడాల లింగయ్య,చాపల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వడం గొప్పవిషయం

● ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**నవతెలంగాణ-మిర్యాలగూడ**

రాష్ట్ర చరిత్రలో ఒక గిరిజనుడికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం గొప్ప విషయమని ఎంఎల్‌ఏ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో నూతనఎమ్మెల్సీశంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం, జంకుతండ గ్రామం ఆధ్వర్యంలో పూలదండ,శాలువాతో ఘనంగా సన్మానించారు.సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు వుంటుందని చెప్పారు.ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్,ఉద్యోగుల సంఘం నాయకులు గోవర్ధన్, దేవూజ,తిరుపతి నాయక్ లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శంకర్ నాయక్ మరిన్ని పదవులు పొందాలని కోరారు.రాష్ట్ర మంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు గణేష్, మక్ల నాయక్, శంకర్ నాయక్, మాంగ్యా నాయక్, మోతీలాల్, నెహ్రూ, పకీర,నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

**నవతెలంగాణ-చండూరు**

ప్రభుత్వం ఎన్నికల హామీలను అమ లు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు డిమాండ్ చేశా రు. మంగళవారం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథ కాల లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళలకు చేయూత పథకం ద్వారా ప్రతి నెలా రూ.2 నుంచి 4 వేలు ఇస్తా మని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతీ నెలా రూ.2500 అందజేస్తా మని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, సీనియర్ నాయకులు బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, జిల్లా నాయకులు సోమ నర్సింహ, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నలపరాజు యాదగిరి, మండల నాయకులు దాసరి శంకర్,తిరమని కృష్ణయ్య, నాయకులు కటుకూరి రామలింగం, నలపరాజు సత్తయ్య, సరికొండ సైదులు, నీలకంఠం నగేష్, గోళ్ళూరి శేఖర్, స్థానిక బూత్ అధ్యక్షులు తిరమని సత్యనారాయణ, నాయకులు అనిమల్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యలు పట్టని ప్రభుత్వం

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచిందని,ఏ సమస్యను పట్టించుకోవడం లేదని బీజేపీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ ఆరోపించారు.మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో డి.నాగారం,ఆరెగూడెం, కాట్రేవు గ్రామాల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను నెరవేర్చనదున నేలపట్ల,ెండ్లిబావి గ్రామా లలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థులకు స్కూటీలు, రైతు భరోసా పథకాలపై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. ఈ దర ఖాస్తులను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డీఓ, కలెక్టర్‌కు అందజేస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ గారు ఉడుగు యాదయ్య కంది లక్ష్మారెడ్డి, మునగల తిరుపతిరెడ్డి, మునగాల చినుకని మల్లేష్‌యాదవ్,మహిపాల్‌రెడ్డి, శాగా చంద్రశేఖర్‌రెడ్డి,మునగాల రాజశేఖర్ రెడ్డి ,కట్ట కృష్ణ,దిండు భాస్కర్, నూనె మాధవి, సహదేవ్, రేవల్లి స్వప్న, సత్యనారాయణ, మునగాల జనార్దన్‌రెడ్డి, నిమ్మల సత్యనారాయణ ,మహేష్, బద్దం కృష్ణ, అనంతుల ఐలయ్య, గంగనబోయిన ఐలయ్య, వికార సుధాకర్‌రెడ్డి,బొంగు వెంకటేశం పాల్గొన్నారు.



## బీసీల పోరుగర్జన సభాస్థలం పర్యవేక్షణ

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగ రంగాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని యధావిధిగా పార్లమెంట్లో చట్టం చేయాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేడు జరిగే బీసీల పోరు గర్జన సభాస్థలి వేదికను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మంగళవారం పరిశీలించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ బీసీల యొక్క న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలులో ఢిల్లీకి చేరుకోవడం జరిగిందని ఈ యొక్క పార్లమెంటు సమావేశాల్లోనే వాటికి చట్టం చేయాలని అలా చేయని పక్షంలో బిజెపి పార్టీని బీసీల ద్రోహుల పార్టీగా పరిగణిస్తామని పేర్కొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వానం

**నవతెలంగాణ-మర్రిగూడ**

శ్రీరామనవమి పురస్కరించుకొని మండలంలోని లెంకలపల్లి గ్రామంలో శ్రీ వరధాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ వరధాంజనేయ స్వామికి అభిషేకం,గణపతి పూజ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వరధాంజనేయ స్వామి ఆలయ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామికి ఘనంగా బోనాలు

**నవతెలంగాణ-ఆత్మకూరుఎం**

గౌడ కులస్తుల కులదైవమైన శ్రీ కంఠమేశ్వర స్వామికి సోమవారం రాత్రి మండల కేంద్రంలో గౌడ మహిళా భక్తులు బోనాలను ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా మేళతాళాల మధ్య, పోతరాజు వేషధారణతో భారీ ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లారు. దేవాలయం వద్ద మల్లం అబ్బయ్య స్మారకార్థం ఆయన కుమారులు మల్లం లింగయ్య, మల్లం సత్యనారాయణ అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గౌడ పురాణంభాగవత నాటకాన్ని ప్రదర్శించారు. భక్తులు రాత్రి అంతా మేలుకొని ఉండి మంగళవారం ఉదయం శ్రీ కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ, మైసమ్మ తల్లులకు బోనాలు, కొబ్బరికాయలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య,సంఘం రాష్ట్ర నాయకులు బీసుచందర్‌గౌడ్, కెజికెఎస్ సంఘం మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ, సంఘం మండల అధ్యక్షులు రంగ సత్యనారాయణ, రామలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ జి.ఐలయ్య, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు వ్యాస లక్ష్మారెడ్డి, సీపీఐ(ఎం) మండల నాయకులు రచ్చ గోవర్ధన్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు, ప్రధాన కార్యదర్శి బొడిగె వెంకన్న కోశాధికారి రంగ స్వామి, మాజీ అధ్యక్షులు పొన్నగాని జహంగీర్, నాయకులు దంతూరి వెంకటేశ్వర్లు, దంతూరి శ్రీశైలం, పరకాల వెంకటయ్య, మల్లం మణిదీప్, లోడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## 14 వరకు రాజీవ్ యువవికాసం దరఖాస్తుల గడువు పెంపు

**నవతెలంగాణ-నాంపల్లి**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు ఏప్రిల్ 14 వరకు పొడిగించినట్లు నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చుని, రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు, వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు గలవారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు.రూ. 50 వేల లోపు రుణం తీసుకున్నవారికి 100 శాతం రాయితీ, రూ. 1 లక్ష లోపు రుణం తీసుకున్న వారికి 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణంరూ. 1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం తీసుకున్నవారికి 80 శాతం రాయితీ 20% బ్యాంకు రుణం, రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం తీసుకున్న వరికి 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. దరఖాస్తు దారులు OBMMS (ఆన్లైన్ బెనిఫిషరీ మేనేజ్మెంట్ అండ్ మానటరింగ్ సిస్టం) వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చుని, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి ఆన్లైన్ దరఖాస్తును ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కుల సర్టిఫికేట్, ట్రాన్స్‌జేషన్ కోసం పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కోసంసదరన్ సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజు ఫోటోలు. డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు కూడా ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రం యందు పైన తెలిపిన డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.

**నార్కట్‌పల్లి :** రాజీవ్ యువ వికాస పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగాను దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించినట్లు దరఖాస్తు ఫారాలను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు స్వీకరిస్తామని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇట్టి దరఖాస్తు ఫారాలను నింపి దరఖాస్తు చేసుకోగలరని గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని సందేహాల నివృత్తికై అభ్యర్థులు ,(1) నవీన్ టైపిస్ట్ - 8520876158 (2) రౌధ్రి జూనియర్ అసిస్టెంట్-6303368299 నంబర్లపై అధికారులను సంప్రదించవలసిందిగా ఎంపీడీవో ఉమేష్ తెలిపారు.



## తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-క్లాక్‌టవర్**

తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు వేముల యాదగిరి మంగళవారం పట్టణకేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు అగమ్యగోచరంగా మారిందని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మిక సంఘం నాయకులు బాబన్న, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర కార్యదర్శి కొమ్ము శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షునిగా తొర్ర విష్ణు



**నవతెలంగాణ-ఆత్మకూరు ఎం**

మండలకేంద్రంలోని పద్మశాలిసంఘం కార్యాలయంలో మంగళవారం సంఘం సభ్యులందరూ కలిసి సమావేశం నిర్వహించారు.ఆత్మకూర్ ఎం పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్ర విష్ణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం సభ్యులు విష్ణుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ పద్మశాలి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్, సుల్తాన్, పురుషోత్తం, మాజీ అధ్యక్షులు యాదగిరి, మండల అధ్యక్షుడు ఎలంల మహేష్,నాయకులు గర్దాసు లింగయ్య, రచ్చ బిక్షపతి, నల్ల నర్సయ్య, దయానందం, శ్రీను, రమేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బండారు పండుగ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ

**నవతెలంగాణ-మర్రిగూడ**

మండలంలోని కుదాబక్షపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సాయిబండ తండాలో మంగళవారం గిరిజనుల ఆరాధ్య దైవం మారమ్మ యాడి శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగో బండారు పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ ఫైనాన్స్ కమిటీ మెంబర్,మర్రిగూడ మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తండా వాసులు పాశం సురేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆంబోతు లక్ష్మణ్ నాయక్,పాండు,కొర్ర శ్రీను,మాజీ సర్పంచ్ ఆంబోతు సుధాకర్,వందుల పాండు గౌడ్,కొర్ర శ్రీను,కొర్ర రమేష్,హనుమంత్,బొగ్గు పాండు,లక్ష్మణ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు రాజ్యాధికార సాధనే లక్ష్యం

**నవతెలంగాణ-తుంగతుర్తి**

రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలంటే రాజకీయంగా పురోగతిని సాధించాలని బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే ఆర్థిక రాజకీయ సమానత్వం అభివృద్ధి సాధ్యమవుతుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కొమ్ము జయరాజును ఏకగ్రీవంగా ఎంపిక చేసి మాట్లాడారు. ఈ మేరకు సామాజిక న్యాయం అందరికీ అందాలంటే అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని బహుజన సమాజ నిర్మాణమే కర్తవ్యం గా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొమ్ము జయరాజ్ మాట్లాడుతూ తన ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్కు, జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్ కు రాష్ట్ర కార్యదర్శి దయాకర్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.